
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 15, అక్టోబర్ 2024 | 16 పేజీలు



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



వరంగల్ బ్యూరో (హనుమకొండ) అక్టోబర్ 14 : వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని కేంద్ర బొగ్గు గనులు, మైన్స్ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోమవారం దర్శనం చేసుకున్నారు.

2లో...



# నగరంలో అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ?

2 లో..

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ ఇన్‌ఛార్జి అధికారి
- అంతా పాత బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్‌కే ఎరుక
- 28వ డివిజన్‌లో అనుమతులు ఒకలా. నిర్మాణాలు మరోలా
- దర్గాగా టిఎస్ బిపాస్ నిబంధనల ఉల్లంఘన
- అక్రమ నిర్మాణాలను పట్టించుకోని ప్రస్తుత టిపిఓలు
- అక్రమ కట్టడాలకు టౌన్ ప్లానింగ్‌కు స్థానిక నాయకుల తాయిలాలు
- ఇరుకైన వీధుల్లో భారీ అక్రమ కట్టడాలకు అనుమతులు ఎలా?

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్, హన్మకొండ, కాజీపేటలో భవన నిర్మాణాలు అనుమతులు ఒకలా, నిర్మాణాలు మరోలా యాజమానులు వారి ఇష్టానుసారం భారీ అక్రమ కట్టడాలతో ట్రై సిటీ కిక్కిరిసిపోతుంది. టౌన్ ప్లానింగ్ సంబంధిత అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులతో కుమ్మక్కై మాముళ్ల మత్తులో అక్రమ కట్టడాలకు ఆజ్యం పోస్తున్నారు. గ్రేటర్ వరంగల్‌లో అక్రమ నిర్మాణాలక అడ్డు, అదుపు లేకుండా పోయింది.

# ఉద్యోగుల జీవితాలకు భరోసా ఏవరో?

మహబూబాబాద్, అక్టోబర్14,ప్రభాతవార్త: నాటి నిజాం కాలంలో నిర్మించిన మహబూబాబాద్ తహశీల్దారు కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. 90ఏళ్లకు పైబడిన తహశీల్దారు కార్యాలయం పైకప్పు పెచ్చులూడడంతో అందులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల జీవితాలకు భరోసా ఎవరు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులు దినదిన గండంగా భయాందోళనలో విధులు నిర్వహిస్తున్నారు.

- శిథిలావస్థలో తహశీల్దారు కార్యాలయం
- నిజాం కాలంలో నిర్మించిన కార్యాలయం
- పెచ్చులూడుతున్న పైకప్పు
- దినదినగండంగా మారిన ఉద్యోగుల జీవితాలు
- తహశీల్దారు కార్యాలయ రూపురేఖలు మారేనా..?





2 లో..

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి: సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమస్యల వినతులు స్వీకరించారు.

16లో...

# నగరంలో అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ?

మొదటి పేజి తరువాయి...



మున్సిపల్ టిఎస్‌బిపాస్ నిబంధనలు తుంగలో తొక్కుతూ రాజకీయ నేతల అండదండలు, కొంతమంది బల్డింగ్ ఇన్స్‌పెక్టర్ల నిర్లక్ష్య వైఖరితో అక్రమార్కులు పేకమేడల్లా భవంతులు నిర్మిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులకే సవాల్ విసురుతున్నారు. టిఎస్‌బిపాస్ చట్టం ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతి పొందుతున్న భవన యాజమానులు అంతస్తులపై అంతస్తులు నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతున్నా అంతా తమ ఇష్టం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

**అక్రమ కట్టడాలపై చర్యలేవీ?**

జిప్లస్ వన్ లేదా టు అనుమతులు పొందాక అనుమతులు మించి నాలుగు, ఐదు అంతస్తులతో పాటు పెంట్‌హౌస్ పేరుతో భవనం నిర్మిస్తున్నారు. అన్నీ తెలిసినా బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్లు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. నిత్యం రద్దీగా, ఇరుకుగా ఉండే సందుల్లో ఏకంగా నాలుగు ఫ్లోరులు నిర్మిస్తున్నారు. పైగా రెసిడెన్సియల్ పర్మిషన్ పొంది కమర్షియల్ భవనాలు దర్జాగా నిర్మిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఎలాంటి సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ స్థలాలు, ఫైర్ సేఫ్టీలు లేకున్నా సంబంధిత శాఖాధికారులు మాత్రం వారికేం పట్టనట్టుగా వ్యవహరిస్తూ అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని నగరవాసుల నుంచి విమర్శలు వెల్లువెతుతున్నాయి. అక్రమార్కులకు రాజకీయ పలుకుబడి మెండుగా ఉండడంతో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారి నుంచి తాయిలాలు పుచ్చుకుని చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వరంగల్ నగరంలోని 4, 54, 22 25,2 8 డివిజన్ల పరిధిలో అనేక భవన నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నా అలాగే నిర్మించినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక 28వ డివిజన్‌లోనే అనుమతులు లేకుండా నిర్మించిన భవన నిర్మాణాలపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి. అటు వెళ్లిన అధికారులు మాత్రం చర్యలు తీసుకోడానికి వెనుకాడుతున్నారు. ప్రస్తుత బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్లకు అక్రమ కట్టడాలపై వివరించగా అవి తాను రాకముందే నిర్మించారని జవాబు చెబుతూ




దాటవేశారు. హన్మకొండలో నిత్యం రద్దీగా, ఇరుకుగా ఉండే రెడ్డి కాలనీ, కొత్తూరు, కాకతీయ కాలనీ, గోపాల్‌పూర్, ఎన్జీఓఎస్ కాలనీతో పాటు వరంగల్‌లోని బందిలిశెట్టి స్ట్రీట్, గిర్మాజీపేట, పిన్నవారి వీధి, విశ్వకర్మ వీధి, ఏనుమాముల, కాశీబుగ్గ, రఘునాథ్‌పూర్, డాక్టర్సు కాలనీ 1,2,3 బ్యాంక్ కాలనీ, ఆటోనగర్ రోడ్డు, తుమ్మలకుంట, మండి బజార్ టిఎస్‌బిపాస్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే నాథుడే టౌన్‌ప్లానింగ్ విభాగంలో కరువయ్యారు. ఈ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు మరి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎందుకు కనిపించడం లేదో తెలియదు.

**మచ్చుకు కొన్ని..** 28వ డివిజన్ పరిధిలోని బందిలిశెట్టి స్ట్రీట్‌లో ఓ ఇరుకైన సందులో జమత్మాన దగ్గర పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా స్వీట్ షాపు యాజమాని ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా నివాస గృహం పేర పర్మిషన్ పొంది మూడు అంతస్తుల భారీ భవనాన్ని నిబంధనలకు నీళ్లు వదిలి స్థానిక కార్పొరేటర్ టిపిఓ అండదండలతో వాణిజ్య భవనానికి ఉపయోగపడే విధంగా నిర్మాణం పూర్తి చేస్తున్నారు. అది టిపిఓ చూస్తారు గాని పట్టించుకోరు ఎందుకంటే అంతా అయిపోయిందని స్థానిక వినికిడి. ఈ వీధికి ఎదురుగా ఉన్నటువంటి డాల్ఫిన్ గల్లీ అత్యంత ఇరుకైన వీధి, నిత్యం వందల మందితో రద్దీగా ఉంటుంది. గతంలో నివాస గృహాలుగా ఉన్నటువంటి సుమారు 4 నుంచి 5 ఇండ్లను కూలగొట్టి ఏకంగా పక్కా కమర్షియల్ హంగులతో భారీ వాణిజ్య భవంతులు నిర్మించారు. అంతేకాకుండా జెపిఎన్ రోడ్డుకు ఇరువైపులా ప్రస్తుతం ఎటువంటి ఫైర్‌సేఫ్టీతో పాటు మున్సిపల్ నిబంధనలు పాటించకుండా సెట్‌బ్యాగ్ లేకుండా వాణిజ్య భవనాలను నిర్మిస్తున్నారు. ఇప్పటికైనా గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణదారులపై చర్యలకు సిద్ధ పడతారో లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతారా లేక అధికారులకు తాయిలాలు ముట్టాయని వదిలేస్తారో వేచి చూడాల్సిందే.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





మొదటి పేజి తరువాయి...

భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన కేంద్ర మంతి కిషన్ రెడ్డిని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆర్డీవో వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆలయానికి వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అధికారులు ఘన స్వాగతం పలకగా, పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు కేంద్రమంత్రికి ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆలయ పూజారులు ఆలయ వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషు భారతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహన మరమ్మతుల్లో జాప్యాన్ని నివారించండి

**నగర మేయర్ గుండు సుధారాణి**



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** పారిశుధ్య వాహన మరమ్మతుల్లో జాప్యాన్ని నివారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో పారిశుధ్య వాహన మరమ్మతులు, పెండింగ్ వాటి స్థితిగతులపై ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో మేయర్ సమీక్షించి పటిష్టంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని వాహనాల పరియాడిక్ సర్వీసింగ్ దశల వారీగా నిర్వహించి మంచి కండిషన్‌లో ఉండేలా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా వాహనాల మరమ్మతుల టెండర్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎం.హెచ్.ఓ రాజేష్, ఈఈలు నరేందర్, సంతోష్ బాబు, డిఈలు కార్తిక్ రెడ్డి, రాజ్కుమార్, రంగారావు, సారంగం, ఐటి మేనేజర్ రమేష్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల జీవితాలకు భరోసా ఏవరో..?





మొదటి పేజి తరువాయి...

ఉద్యోగులు దినదిన గండంగా భయాందోళనలో విధులు నిర్వహిస్తున్నారు. చిన్నపాటి వర్షానికే కార్యాలయం మొత్తం దారాళంగా కురుస్తుందని, వర్షం నిలిచిన తర్వాత కొన్ని రోజుల వరకు కూడా పైకప్పు నుండి నీరు వస్తూనే ఉంటుందని కార్యాలయానికి వచ్చిన రైతులు ఆరోపిస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతులు, ప్రజలు తమమీద ఎప్పుడు కూలుతుందోనని భయంతో ఉన్నామని, కార్యాలయానికి రావాలంటే మా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన మహబూబాబాద్ తహశీల్దారు కార్యాలయం మాత్రం పునర్నిర్మాణానికి నోచుకోలేదు. ప్రతి రోజు ప్రభుత్వానికి వేలల్లో ఆదాయం వస్తున్నప్పటికీ కార్యాలయ రూపురేఖలు మాత్రం మారడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కార్యాలయం మొత్తం చిన్నపాటి చెరువును తలపించిందని వచ్చిపోయే ప్రజలు చూసి ఇదేమి ప్రభుత్వమని కార్యాలయమే ఇలా ఉంటే ఇక ఉద్యోగులతోపాటు వివిధ పనులపై వచ్చే ప్రజలు, రైతులు ఎలా లోపలికి వెళ్తారని పలువురు అంటున్నారు. కురిసిన వర్షానికి కార్యాలయం ఆవరణ మొత్తం బురదతో పాకురుపట్టి ఉండడంతో ప్రజలు ఎక్కడ జారిపడుతామోనని బిక్కుబిక్కుమంటూ ఒకరి చేయి ఒకరు పట్టుకొని లోపలికి వెళ్లాల్సి వస్తుంది. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు మంజూరవుతున్నా తహశీల్దారు కార్యాలయం మాత్రం నూతన భవనానికి నోచేకోలేదని మేధావులు సైతం ప్రశ్నిస్తున్నారు. కార్యాలయ గోడలు, పైకప్పు కార్యాలయం చుట్టూ పాకురుపట్టి ఉండడంతో ఏ గొడ ఎప్పుడు కూలుతుందోనని ఉద్యోగులు ఆందోళనలతో విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తహశీల్దారు కార్యాలయానికి నూతన భవనం ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి నూతన భవనం ఏర్పాటు చేస్తారా లేక మరామత్తులు చేసి చేతులు దులుపుకుంటారో వేచి చూడాల్సిందే.

## పెన్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

**- ఎబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగులపవన్‌కళ్యాణ్**

**శాయంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని ఏండ్లు గడుస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఎబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్‌కళ్యాణ్ అన్నారు. మండల కేంద్రంలో ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వితంతు మహిళలకు 4000 పెన్షన్ ఇస్తానని హామి ఇచ్చి, గెలిచాక నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వితంతు మహిళలకు అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు సుమన్, రాజు, రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ఓటర్ జాబితా రూపకల్పన

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ

### 5 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు- పాలేరులో 2, సత్తుపల్లిలో 3

### నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

*ఖమ్మం,అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించే దిశగా ఓటరు జాబితా సవరణ-2025 ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఎలక్ట్రోరల్ రోల్/ ఎపిక్‌లో వ్యత్యాసాల తొలగింపు, చేర్పులు, మార్పులతో పాటు జాబితాలో ఓటరుల ఫోటోలు స్పష్టంగా ఉండే విధంగా బోగస్ కార్డుల ఏరివేత, మృతుల పేర్లు తొలగించి పకడ్బందీగా తుది జాబితా రూపొందించుటకు సహకరించాలని అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్నారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఎస్ఆర్ 2025 పోలింగ్ కేంద్రాల కమబద్దీకరణ,ఎలక్ట్రోరల్ రోల్/ ఎపిక్‌లో వ్యత్యాసాల తొలగింపుపై వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ తర్వాత జిల్లాలో మొత్తం 5 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర, వైరా ఉన్నాయని తెలిపారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ తర్వాత ఖమ్మం, మధిర, వైరా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎటువంటి మార్పులు లేవని, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు, సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 3 పోలింగ్ కేంద్రాలను నూతనంగా ఏర్పాటు చేశామని, అట్టి వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేశామని అన్నారు. పకడ్బందీగా ఓటరు జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలని, అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని దీనిపై అభ్యంతరాలను ఓటరు నమోదు దరఖాస్తులను నవంబర్ 28 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలను పరిష్కరించి, 2025 జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదు, చేర్పులు, మార్పులపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు నవంబర్ 9,10 తేదిల్లో ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందని ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారి ఓటరు జాబితాలో అందుబాటులో ఉంటారని, ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి శ్రీనివాస్, బాజపా పార్టీ ప్రతినిధి వి.రాజేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల్, భారస పార్టీ ప్రతినిధులు, కే.ప్రాన్సిస్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్.ప్రకాష్, వివిద రాజకీయ పార్టీల



ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగ డి.టి.అన్సారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో అకౌంటెంట్ రూం కోసం శంకుస్థాపన

### - సీనియర్ సివిల్ జడ్జి భానుమతి

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:*

కోర్టు ప్రాంగణంలో ప్రిన్సిపల్ జిల్లా కోర్టు అకౌంటెంట్ కార్యాలయ భవన నిర్మాణం కోసం సోమవారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాదరావు, జనపరెడ్డి గోపీకృష్ణ, పిసరమల్లి నాగేశ్వరరావు, యాసా యుగంధర్ నాయుడు, మహేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, సీనియర్ సివిల్ కోర్టు సూపరింటెండెంట్ రామకృష్ణ, న్యాయశాఖ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్,




దికొండ రవికుమార్, నిమ్మల మల్లికార్జునరావు, లగడపాటి సురేష్, నరేష్‌లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:*

మండలంలోని యానంఐబలు గ్రామంలో జెడ్పీఎస్ఎస్ యానంబైలు పాఠశాలలో 2008-2009లో పదో తరగతి పూర్వ విద్యార్థులు పదిహేనేళ్ల తర్వాత ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య ఉన్న అనుభవాలను, అనుభూతులను గుర్తు చేసుకుంటూ గురువులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం



ప్రకాష్, రిటైర్డ్ హెచ్ఎం ఫ్రాన్సిస్, వీరన్న, రామారావు, భవాని, లక్ష్మీ, శరమ్మా, ఉదయశ్రీ, విద్యార్థులు బుడగం రవి, బొప్పిశెట్టి హరీష్, షేక్ అజార్, ఆవుల సాగర్, ఎదునూరి సతీష్, దేశెట్టి వెంకటేష్, జర్పులా జైత్రాం, ముగితే భార్గవి, కట్టా కావ్య, వేల్పుల లావణ్య, నూరా రజిత, గుమ్మడి స్వప్న, తాటి కీర్తన, ఉషరాణి తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రవేశాలు

### -మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి. ప్రభాకర్

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14 :*

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆరు కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి. ప్రభాకర్ తెలిపారు. ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడారు. యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో అత్యధిక కోర్సులో ఈ విద్యాసంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కోర్సులు మ్యాన్‌ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, (1 సంవత్సరం) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్ ఫ్యాక్చరింగ్(1 సంవత్సరం) ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్(1 సంవత్సరం) బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్(మెకానికల్, 2 సంవత్సరాలు), అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్(2 సంవత్సరాలు) మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్(2 సంవత్సరాలు) కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. పదోవతరగతి పూర్తి చేసుకున్నవారు ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని అన్నారు. ఆన్‌లైన్‌ల్లో ధరఖాస్తు చేసుకుని తమ ఒరిజనల్ సర్టిఫికెట్లుతో నేరుగా మణుగూరు ప్రభుత్వ ఐటీఐకి వచ్చి ప్రవేశం పొందగలరని అన్నారు.



ఈ అవకాశాన్ని పినపాక నియోజకవర్గం లోని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ

### ప్రజావాణి దరఖాస్తులు, బయోమెట్రిక్ అటెండెన్స్, వివిధ అంశాలపై సమీక్ష

*ఖమ్మం, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. టేకులపల్లి ప్రాంతానికి చెందిన శారద తనకు కుట్టు మిషన్ శిక్షణ ఇన్స్పెక్టర్‌గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన పి.దేశి కరుణ తనకు సొంత ఇంటి జాగా లేదని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఐ విభాగానికి రాస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సత్తుపల్లి మండలం కాకరపల్లి రెవెన్యూ గ్రామ వాసి జొన్నలగడ్డ రాములు తన తల్లి పేరుపై ఉన్న పట్టా మీద సర్వేనెంబర్ 10గుంటల భూమిలో 2గుంటల్లో అమ్మవారి దేవాలయం నిర్మాణం చేయగా, మిగిలిన భూమి ఆక్రమించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ప్రయత్నిస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు బయోమెట్రిక్ అటెండెన్స్,వివిధ అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అధికంగా పెండింగ్ ఉన్న ప్రజావాణి దరఖాస్తులను అదనపు కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించి దరఖాస్తులను త్వరగా పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులపై మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పనిచేసే ప్రభుత్వ అధికారుల సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్‌పై అదనపు కలెక్టర్ సమీక్షించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువ నమోదు కావడం పట్ల అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సిబ్బంది రెగ్యులర్‌గా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు. ఫీల్డ్‌స్టాఫ్ ప్రభుత్వ కార్యాలయాలకు నివేదికలు సమర్పించే సమయంలో కూడా తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతిశాఖ అధికారి వారి పరిధిలోని సిబ్బంది అటెండెన్స్ రెగ్యులర్‌గా మానిటర్ చేయాలని,పదవీ విరమణ పొందే వారికి కలెక్టరేట్ సమావేశం మందిరంలో సన్మానించడంతో పాటు రిటైర్మెంట్ రోజే బెనిఫిట్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని, కలెక్టర్ సూచించారని, దీనికి సంబంధించి జిల్లా అధికారులు తమ కార్యాలయ పరిధిలో రిటైర్ అయ్యే వారి వివరాలు నిర్దేశిత ఫార్మాట్‌లో వెంటనే అందజేయాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పిసిఈవో దీక్ష రైనా, డిఆర్‌డిఓ సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్‌ల సూపరింటెండెంట్‌లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక**

**-మేడిపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం**

*కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*




కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు మేడిపల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంను సోమవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలను పరీక్షించి, ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలో డ్రైడే నిర్వహించి, గ్రామంలోని ప్రజలకు ఇంటి చుట్టూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సీజనల్ వ్యాధులు ప్రబలవన్నారు. ఇంటి చుట్టూ ఉన్న మురికి నీటి గుంటలను పూడ్చివేయాలని, మురికి గుంటలలో అయిల్ బాల్స్ వేయాలని, దోమతెరలు వాడాలని, జెట్ బిల్లలు వాడాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలను పరిక్షించి వారికి తగిన సూచనలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని, పండ్లను, పండ్ల రసాలను తీసుకో వాలని తెలియజే శారు. గ్రామంలోని ప్రజలందరూ విధిగా ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడేలు నిర్వహిం చాలని తెలియజేశ ారు. కార్యకర్తలను గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని సందర్శించాలన్నారు. జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడతాయని, కావున ప్రజలు ఇట్టి సేవలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎం కె.రజిత ఆశా కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## జ్ఞాపకార్థాలతో బెంచీల ఏర్పాటు

*కాటారం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



మనపల్లె-మన కుటుంబం అనే నినాదంతో కాటారం మండల కేంద్రంలోని ఎర్రగుంటపల్లి గ్రామ యువకులు ముందుకు సాగుతున్నారు. ఎర్రగుంటపల్లి గ్రామ ప్రజలు వృద్ధులు చెట్ల కింద ఎక్కడైనా కూర్చోవాలంటే నేలపైన కూర్చునేవారని తెలిపారు. ఇది గమనించి యువకులు ముందుకు వచ్చివారి యొక్క కుటుంబంలో ఏవరైనా కీర్తిశేషులై ఉంటే వారి యొక్క జ్ఞాపకార్థంగా స్వచ్ఛందంగా గ్రామంలోని చెట్ల కింద బెంచీలు వేయడం జరిగిందని తెలిపారు. ఇలా ప్రతి పనిలో కూడా మేము ముందు వరుసలో ఉంటామని యువత ముందుకు రావడంతో గ్రామంలోని పెద్దలందరు యువకులను అభినందిస్తున్నారు.

## ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-జిల్లా అధ్యక్షురాలు డీ.సీతాలక్ష్మి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




ఈ నెల 21,22,23వ తేదీలలో కొత్తగూడెంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డీ.సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం ఐద్వా పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షురాలు సున్నం గంగ అధ్యక్షతన బండారు చంద్రరావు భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా సీతాలక్ష్మి మాట్లాడుతూ ... ఈ నెల 21న జరిగే ఐద్వా రాష్ట్ర బహిరంగ చేయాలని, విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, అన్ని వార్డులలో 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జెండా ఆవిష్కరణలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నిరంతరం మహిళ సమస్యలపై, మహిళలపై జరుగుతున్న హత్యలు, హత్యాచారాలపై అలుపు లేకుండా నిరంతరం ఐద్వా పోరాడుతుందని అన్నారు. మహిళలందరూ వేలాదిగా కొత్తగూడెంలో జరిగే బహిరంగ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. నిరంతరం ఏ సమస్య ఉన్న మహిళ సంఘం మీ వెంట ఉంటుందని, మీకు ఎప్పుడు అండగా నిలబడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఐద్వా ఆఫీస్ బేరర్, జీ.జీవన్, జ్యోతి, ఏ.సక్కుభాయి, జీ.రాధా, ఎం.సుబ్బలక్ష్మి, మచ్చ రమ, గౌతమి ఏజే, వై.పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ఏపీవో (పవర్)గా బాధ్యతలు స్వీకరించిన టీ.వేణు

*భద్రాచలం,ప్రభాతవార్త :*

ఐటిడిఏ కార్యాలయంలోని విద్యుత్ శాఖ విభాగంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పవర్)గా టీ.వేణు బాధ్యతలు స్వీకరించారు. భద్రాచలంలోని విద్యుత్ శాఖ సబ్‌స్టేషన్‌లో ఏడీఈఆపరేషన్‌లో విధులు నిర్వహిస్తూ విద్యుత్ శాఖ సీఎండీ వరుణ్‌రెడ్డి ఉత్తర్వుల ద్వారా ఏపీవో (పవర్)గా విధులలో చేరి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్‌రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్, విద్యుత్ విభాగం ఏఈ మునీర్‌పాషా, చలపతి, సుమన్ తదితరులు అభినందించారు.



## ఇరువురు హార్డ్‌కోర్ మావోయిస్టులు లొంగుబాటు

*చర్ల, ప్రభాతవార్త :*



మహారాష్ట్ర, గడ్చిరోలి సీఆర్‌పీఎఫ్ పోలీసుల ఎదుట ఇద్దరు హార్డ్‌కోర్ మావోయిస్టులు లొంగిపోయారని, వారిలో భామ్రఘడ్, ఎల్‌వోసీ కమాండర్ వరుణ్‌రాజా అలియాస్ ఉంగ, రోషని విజయ అనే భార్యభర్తలు అని పోలీసు ఉన్నతాధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరు గతంలో పలు ఎన్‌కౌంటర్‌లలో పాల్గొనడమే కాకుండా అనేక ప్రభుత్వ వ్యతిరేక సంఘటనల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకు వీరిపై అనేక కేసులు నమోదు కాగా, రూ.10లక్షల రివార్డు కలిగి ఉన్నట్లు ధృవీకరించారు. ఛత్తీస్‌ఘడ్, సుక్మా జిల్లా చింతగుప్ప ప్రాంతానికి చెందిన వీరు 2015 నుంచి సీపీఐ మావోయిస్టు పార్టీలో పలు హోదాల్లో క్రియాశీలకంగా వ్యవహరించి ఇప్పుడు మావోయిస్టు భావజలాలు నచ్చక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరేండర్ కమ్ రిహాబిలిటేషన్ పాలసీకు ఆకర్షితులై లొంగిపోయారని తెలిపారు.

## పోలీసులు ప్రజలకు రక్షణగా ఉండాలి

**-రాజకీయ నాయకులకు కాదు**

**-బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



పోలీసులు ప్రజలకు రక్షణగా ఉండాలని, రాజకీయ నాయకులకు కాదని బీజేపీ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుల పట్ల ప్రజలకు గౌరవం ఉండాల్సింది పోయి నిన్నటి సంఘటనతో అక్రమార్కులంతోనే పోలీసులు చేతులు కలిపారని, స్వయాన కానిస్టేబుల్ ఆరోపించడం ఈ విషయంపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అక్రమ ఇసుక రవాణా అక్రమ గంజాయి రవాణాలో అప్పటి నాయకులు కీలకపాత్ర పోషించారని, వారికి అధికారులు అండదండలు ఉండటంతోనే ఆడింది ఆడ పాడింది పాటగా వ్యవహరించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయినా కూడా అక్రమ ఇసుక రవాణా అక్రమ గంజాయి రవాణా అరికట్టడంలో పనిచేస్తామని పేర్కొన్నారు. తమ పార్టీ నాయకులపై భౌతికంగా దాడులు దిగిన వ్యక్తులపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. సామాన్యులకు న్యాయం చేకూర్చే విధంగా పోలీస్ శాఖ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోత్ బాలు నాయక్, బీజేపీ మండల అధ్యక్షులు బీరక సాయి శ్రీను, బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చుక్కపల్లి బాలాజీ, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు రవి నాయక్ పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

*గణపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు సోమవారం గణపురం వాస్తవ్యులు హైదరాబదులో నివాసం ఉంటున్న హెచ్ఎండిఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవల్ల వనజ, గురువయ్య దంపతులు, అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన శామంతుల జయలక్ష్మి, వీరన్న టీచర్ దంపతులు దాన బస్తాలను అందజేశారు. మొదట స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మేడిగడ్డ బ్యారేజ్ వద్ద పోలీసుల తనిఖీలు

*మహదేవపూర్(కాటారం), అక్టోబర్ 14, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద మహదేవపూర్ సిఐ రామచందర్ రావు, ఎస్ఐ కె.పవన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మహదేవపూర్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. వాహనదారులను నిలుపుదల చేసి వాహన పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పత్రాలు సరిగా లేని వారికి చలానా వేశారు. ఈతనిఖీల్లో వారితో పాటు సివిల్ ఫోర్స్, టిజిఎస్‌పి, సిబ్బంది పాల్గొన్నారు.



# దసరా తిరుగు ప్రయాణికులకు ఆర్టీసి భారీ ఏర్పాట్లు

ప్రభాతవార్త- బాలసముద్రం:
దసరా తిరుగు ప్రయాణికులకు వరంగల్ రీజియన్ నుండి ఆర్టీసి భారీ ఏర్పాటు చేసింది. ఆదివారం మధ్యాహ్నం నుండి సోమవారం రాత్రి వరకు వరంగల్ రీజియన్‌లోని తొమ్మిది డిపోల నుండి 6 రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలకు 2500 బస్సులు పై చిలుకు పంపినట్లు ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను ప్రభాతవార్త తెలియజేశారు. సుమారు నాలుగు లక్షల పైచిలుకు ప్రయాణికులు రవాణా సౌకర్యం పొందినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకంని ఉపయోగించు కోనుటలో ఆర్టీసి సహకరించినట్లు తెలిపారు. ఆర్డినరీ బస్సులు మొదలు ఏసీ బస్సుల వరకు ప్రయాణికులందరు అధిక సంఖ్యలో ప్రయాణించి ఆర్టీసిని ఆదరించినట్లు



రీజనల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రయాణ సౌకర్యంలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు పూర్తిగా సహకరించి గత రెండు రోజుల నుండి డబుల్ డ్యూటీతో పాటు హైదరాబాద్ రూట్‌లో ఒక్కొక్క డ్రైవర్ కండక్టర్ మూడు ట్రిప్పులు డ్యూటి చేసి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బాగా కష్టపడ్డారని వారికి భోజనం ఏర్పాట్లు కూడా చేశామని వారికి ప్రత్యేక శుభాకా ంక్షలు డి.విజయభాను తెలిపారు. వారితో పాటు తిరుగు ప్రయాణంలో పూర్తిగా బస్టాండ్‌లో ఉండి రవాణా సౌకర్యాలకు ఎప్పటి కప్పుడు మెరుగుపరుస్తూ పూర్తిగా సహకరించిన డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, డిప్యూటి రీజినల్ మాధవరావు(మెకానికల్)లతో పాటు తొమ్మిది డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

బచ్చన్నపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :



దళారులను నమ్ముకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ వేణుగోపాల్, పాక్స్ చైర్మన్ పూర్ణచందర్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్ముకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాల్‌కు ఏ గ్రేడ్ ధాన్యం రూ.2320, బి గ్రేడ్ ధాన్యం రూ.2300, సన్న ధాన్యంకు 2800రేటును నిర్ణయించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని అన్నారు. రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా సీఈవో బాలస్వామి, మాజీ సర్పంచ్ మేకల కవితరాజు, డైరెక్టర్లు సిద్దులు, ప్రభాకర్, కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్‌రెడ్డి, బైరగోని దామోదర్, స్థానిక రాజయ్య, బేజాడి నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, సిద్దారెడ్డి శ్రీను, రాజయ్య, పాక్స్ సిబ్బంది నరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

దేవరుప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :
మండలంలోని సింగరాజుపల్లి గ్రామం పాలడుగు నవనీత అను మహిళ వంద దయల్‌కు ఫోన్‌చేయగా వెంటనే పోలీస్‌కానిస్టేబుల్ ఎండి.మసూద్ అక్కడికి వెళ్లి జరుగుతున్నటువంటి గొడవ గురించి చుట్టుపక్కవారిని విచారణ చేస్తున్న క్రమంలో మేడ నగేష్ అనే వ్యక్తి పోలీసు విధులకు ఆటంకం పరిచి దుర్భాషలాడుతూ అసభ్యకరంగా ప్రవర్తించిన అతడిపై ఎండి.మసూద్ దరఖాస్తు ఇవ్వగా మేడ నగేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలపరిధిలో ప్రజలు ఎవరైనా పోలీసు విధులకు ఆటంకం కలిగించినట్లయితే వారిపై కఠినచర్యలు తీసుకోబడునని తెలిపారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

-ఏసీపీ పార్థసారథి

బచ్చన్నపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఏసీపీ పార్థసారథి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి ఏసీపీ మాట్లాడుతూ దసరా పండగలో భాగంగా దబ్బగుంటపల్లిలో జరిగిన వివాదంపై విచారణ చేపట్టినట్లు కులంపేరుతో దూషించిన వారిపై అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు, దీంతోపాటుగా కొడ్వటూరులో గత కొద్దిరోజులుగా పానాది విషయంలో జరిగిన వివాదంపై గ్రామ పెద్దల సమోలో సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని, లేనిపక్షంలో ఇరువురిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పలు గ్రామాల్లోను గల సీసీ కెమెరాలను నిరంతరం పనిచేసే విధంగా మాజీ ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ హమీద్, పోలీస్‌సిబ్బంది పలు వివాదాస్పద కేసులపై వచ్చిన గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ఎన్నుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులుగా పంతం రేణుక, కడవేని హైమ, రంగుశ్రీను, కొడగాని సోమనర్సయ్య, బాసిపాక ఎల్లయ్యలను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా నిజమైన లబ్దిదారులను పేద, బడుగు బలహీనవర్గాలకు సంబంధించిన లబ్దిదారులను ఎంపిక చేస్తామని ఎన్నుకున్న సభ్యులు తెలియచేశారు. ఈకార్యక్రమంలోగ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కోశాధికారి ఎస్సీ, బీసీ మైనార్టీ కిసాన్‌సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర బొగ్గు గనుల మంత్రి

ప్రభాతవార్త- బాలసముద్రం:





వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీభద్రకాళి దేవస్థానాన్ని కేంద్ర బొగ్గు గనుల మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి సందర్శించారు. అలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, ప్రధాన అర్చకులు శ్రీభద్రకాళి శేషులు పూర్ణకుంభం మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రదక్షణ చేసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు కిషన్‌రెడ్డికి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం ఈవో సిబ్బంది అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రావు పద్మ, గంట రవికుమార్, డా.విజయ్‌చందర్, డా.కళాప్రసాద్, కీర్తిరెడ్డి, మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, సత్యపాల్‌రెడ్డి, ప్రొఫేసర్ సీతారాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్స్‌ల ధర్నా

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండ ములుగు రోడ్డులోని వరంగల్ 2వ బ్రాంచ్ ఎల్ఐసి కార్యాలయంలో పెంచిన ప్రీమియం రేటులకు తగ్గించిన కమీషన్‌కు పెంచిన ఇన్సురెన్స్ ధరలకు వ్యతిరేకంగా ఈ రోజు ఎల్ఐసి ఏజెంట్లు మధ్యాహ్నం లంచ్ సమయంలో ఐఆర్‌డిఏఐ నిర్ణయాలను ప్రదర్శన చేసి నిర్ణయాలను వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి 1964 లియాఫి యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు పబ్బా రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐఆర్‌డిఏఐ నిర్ణయం ఏజెంట్లకు పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. తక్షణమే ఐఆర్‌డిఏఐ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి అశోక్, రాజిరెడ్డి, రవీందర్‌రావు, యాకయ్య, కుమారస్వామి, శ్రీను, తిరుపతి, సురేందర్, కోటేశ్వరరావు, రమేష్, బిక్షపతి, రాజేందర్, రవిబాబు, శ్రవణ్, వెంకటేశ్వర్లతో పాటు సుమారు 100 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఆధ్వర్యంలో సమావేశము

ప్రభాతవార్త- బాలసముద్రం:
నేడు తెలంగాణ ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో రెండు గంటలకు ముస్లిం, మైనార్టీ హాల్ ములుగు రోడ్డు నందు సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అధ్యక్షుడు గోధుమల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశమునకు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన అన్ని రంగాల వాళ్ళు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొనాలని, ఈ సమావేశంలో ఉద్యమకారుల భవిష్యత్ కార్యచరణపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అధ్యక్షుడు గోధుమల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యమకారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని గోధుమల కుమారస్వామి కోరారు.

## కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# కొత్త ఉపాధ్యాయులకు సన్మానం

**నూతన టీచర్లు వృత్తి**

**నిబద్ధతతో మెలగాలి**

**వ్యసనాల జోలికి పోకుండా**

**క్రమశిక్షణతో మెలగాలి**

**గ్రామ మాజీ సర్పంచ్ గట్టు**

**కుమార స్వామి**

**కలాం ఫౌండేషన్ అధ్యక్షులు ఎమ్డీ.**

**సర్వర్ అహ్మద్**

**అంబేద్కర్ సంఘం జిల్లా**

**నాయకులు కొత్తపల్లి ఆనందం**



*వెంకటాపూర్, అక్టోబర్ 14, (ప్రభాతవార్త) :* మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల జరిగిన డీఎస్సీలో 13 మంది ఉపాధ్యాయులుగా నియామకమైనందున వారికి కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో గ్రామం నుండి 13 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు. విద్యను పరమావధిగా భావించి ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలు రాసి టెట్, డీఎస్సీలో రాణించి ఉత్తమ ర్యాంకులు సాధించి ఉమ్మడి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించి సమాజంలో ఉత్తమ విలువలతో కూడిన భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది అంకిత భావంతో పనిచేయాలని ఆయన సూచించారు. వృత్తి నిబద్ధతతో పని చేయాలని, సమయ పాలన పాటించాలని, మంచి అలవాట్లు నేర్చుకో వాలని, సమాజంలో కొంత మంది టీచర్లంటే ఒక రకమైన చెడు పేరుందని అన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు చెడు వ్యవసనాల జోలికి పోకుండా, క్రమశిక్షణతో మెలిగి ఉపాధ్యాయులంటే ఉన్నతమైన వ్యక్తులని పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీకాంత్, పబ్బ రమేష్, బస్వోజు మమత, పోలోజు ప్రశాంత్, బీరెల్లి అశోక్, పెంట సృజన, దొడ్ల శృతి, నక్క రాజు, గొని సతీష్, పబ్బరాజు, పుప్పాల బేబీ, బీరెల్లి సమ్మయ్య, గోగు రాజ స్వామిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది కొత్తపల్లి ఆనందం, జెన్నో కార్మిక సంఘం అధ్యక్షులు అల్లం ఒడెలు, అభ్యర్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూరగొండ గుట్టలో కనువిందు చేసే గుహలు ....!

**కలెక్టర్ దృష్టి పెట్టి అభివృద్ధికి**

**ఏర్పాట్లు చేయాలి**

**ఈ గుహలను తిలకించేందుకు లక్షల్లో**

**సంఖ్యలో విదేశీ పర్యాటకులు**

**హైదరాబాదు నుండే కాకుండా**

**అమెరికా, జపాన్ పలు దేశాలు**

**నిలిచిన రోడ్డు పనులు పూర్తి**

**చేయించాలి**

**గుట్టలో పర్యాటకులకు**

**తాగునీటి ఏర్పాట్లు చేయించాలి**

**రాష్ట్ర పర్యాటక పరిశోధక బృందం వెల్లడి**







*తాడ్వాయి, అక్టోబర్ 14, (ప్రభాతవార్త):* పర్యాటకులను కను విందు చేసే సూరగొండ గుట్టల్లో చిత్ర, విచిత్రాల చిత్రాలున్నాయి. మన రాష్ట్రం నుండి పలు స్వచ్ఛంధ సంస్థలకు చెందిన పరిశోధక బృందం ప్రొఫెసర్లు ఈ గుట్టను సందర్శించారు. 8 టీమ్‌ల సభ్యులు తాడ్వాయిలోని అటవీశాఖ వన కుటీరాలను సందర్శించారు. సైకిళ్ల ద్వారా దామరవాయి చేరుకొని ఈ గ్రామంలోని ముగ్గురు యువకులు మోరె భిక్షపతి, అశోక్, రామ కోటేష్, ఇటికారి కృష్ణ, మోరె లక్ష్మయ్య, మోరె సమ్మయ్యలతో సూరగొండయ్య గుట్టను సందర్శించారు. ఊరి చివరి నుండి సగం దూరం వరకు రోడ్డు ఉంది. అవతల గుట్ట వరకు లేదు. గుట్టలో దట్టమైన అడవి పొదలున్నాయి. కాలి నడకన వెళ్లారు. మొదటగా ఏసు క్రీస్తు సిలువ ఉంటుంది. గుట్ట రాళ్లపై చెక్కబడి ఉంది. రాతి యుగంలో చెక్కినట్లుగా తెలుస్తుంది. కొద్ది దూరం తూర్పు వైపుగా వెళితే పరిశోధనా బృందానికి ఆశ్చర్యకరమైన మరికొన్ని సిలువలు దర్శనమిచ్చాయి. గుట్ట రాళ్ల మీద నుండి పడమర వైపుగా వున్న అడవిలోకి వస్తే రాతి గృహాలో నాలుగు సమాదులు, అందులో అస్థిపంజరాలు ఉన్నాయి. పదేళ్ల క్రితం చూసిన వారు వాటిని తొలగించినట్లు గ్రామస్తులు తెలిపారు. మరికొన్ని రాతి గృహంలో నీటి గోలేలున్నాయి. దీనిని బట్టి పరిశీలిస్తే ఆది మానవులు వారికి దోహదపడే పనిముట్లను రాళ్లతో చేసుకున్నట్లు తెలుస్తుందని పరిశోధన బృందం వెల్లడించారు. సురగొండయ్య గుట్టను సందర్శించే పర్యాటకులకు విశ్రాంతి తీసుకునే బల్లలు అక్కడక్కడ ఏర్పాట్లు చేయాలి. ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ .దివాకర్ ఒక్క సారి ఈ గుట్టను సందర్శించాలి. ముందడుగు వేసేందుకు కొన్ని ఏర్పాట్లను చే యాలని కోరారు.

## ములుగు వార్త

### నర్సరీలోని మొక్కలకు మోక్షం ఎప్పుడో ...?

**మండల వ్యాప్తంగా అన్ని నర్సరీల్లో సమయం**

**దాటిన మొక్కలు**

**అధికారులే పట్టించుకోనప్పుడు మనకెందుకని**

**ఈజీఎస్ సిబ్బంది**

**ఫీల్డ్ అసిస్టెంట్స్ అయితే వారి ఇష్టంగా వ్యవహారం**

*తాడ్వాయి,అక్టోబర్ 14, (ప్రభాతవార్త):*



ప్రజల ఆరోగ్యానికి దోహదపడే హరితహారం మొక్కలను ప్రభుత్వం నర్సరీల్లో పెంచారు. కానీ అధికారుల నిర్లక్ష్యమో, ఈజీఎస్ సిబ్బంది పట్టింపు లేని తనమో మోక్షం లభించడం లేదంటున్నారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి నర్సరీల్లో సమయం దాటిన మొక్కలున్నాయి. నర్సరీల్లో పెంచిన మొక్కలను వర్షాలు కురిసినప్పుడు గ్రామంలోని రోడ్ల వెంట నాటించాలి. లేదంటే ఆధార్‌కార్డు మీద ప్రతి ఇంటికి నాలుగు మొక్కల చొప్పున గ్రామస్తులను పలిచి పంపిణీ చేయాలి. కానీ ప్రతి నర్సరీలో బాగా పెరిగినటువంటి మొక్కలున్నాయి. ఈ మొక్కలకు డబ్బులు దండగ. ప్రజలకు పని లేకుండా చేస్తున్నారు. ప్రతి గ్రామంలోని నర్సరీలో బాగా పెరిగిన మొక్కలున్నాయి. అధికారులే పట్టించుకోనప్పుడు మనకెందుకని ఈజీఎస్ సిబ్బంది అనగం చర్చానీయాంశంగా మారింది. మండల అభివృద్ధి అధికారులు, గ్రామ స్పెషల్ అధికారులు వచ్చామా .. పోయామా అనే విధంగా వ్యవహరిస్తూ హరితాహారానికి ఆదిలోనే మంగళం పాడారు. కొన్ని గ్రామాల్లో అయితే నర్సరీలోని మొక్కలు ఎండకు ఎండిపోయాయి. ఇదిలా ఉండగా, ఫీల్డ్ అసిస్టెంట్లు అయితే వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించే పనులను ప్రణాళికలు రూపొందించి మండల అభివృద్ధి అధికారులకు సమర్పించాలన్నిన బాధ్యతలున్నాయి. అడవిలో కాసిన వెన్నెల వలె ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

### షెడ్యూల్ ప్రాంతాల్లో ఇందిరమ్మ కమిటీల ఎంపికలు రాజ్యాంగ విరుద్ధం

**-ఆదివాసీ సంక్షేమ పరిషత్**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*

ఏజెన్సీ ప్రాంతాలైన 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఇందిరమ్మ కమిటీల ఎంపికలు రాజ్యాంగ విరుద్ధమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు అన్నారు. మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కమిటీ సమావేశం పంచాయతీ అధికారులు సోమవారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని అడ్డుకున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారం, 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70, 1/59 మరియు పీసా చట్టాలు అమలులో ఉన్నందున ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కొరకు ఇచ్చిన జీవో ఏజెన్సీ ప్రాంతంలో చెల్లదని, ఆ జీవో ఏజెన్సీ ప్రాంతానికి వర్తించకుండా రద్దు పరచాలని, లబ్దిదారుల ఎంపిక పెసా కమిటీల ద్వారా గ్రామసభను నిర్వహించి లబ్దిదారుల ఎంపిక జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కుర్సం రవి, మిట్ట దుర్గారావు, సోయం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సండ్ర తనయుడు వివాహానికి హాజరైన సిఎం

### వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సిఎం, మంత్రులు

*సత్తుపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మహాలక్ష్మీ దంపతుల కుమారుడు భార్గవ్‌కు కుర్రా అశోక్, లక్ష్మీ దంపతులు కుమార్తె శ్రీ చిద్విత సాయితో హైదరాబాదులోని శ్రీనగర్ కాలనీలోగల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి కళ్యాణ మహోత్సవ వేడుక జరిగింది. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**వధూవరులను ఆశీర్వదించిన ఎంపిలు,మాజీ మంత్రులు :**

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య, మహాలక్ష్మీ దంపతుల తనయుడు భార్గవ్, శ్రీ చిద్విత సాయి వివాహ మహోత్సవాన్ని హైదరాబాదులోని వెంకటేశ్వర కళ్యాణమండపంలో జరిగిన వివాహ వేడుకలకు హెట్రో డ్రగ్ అధినేత, ప్రముఖ వాణ్యాపార వేత్త, ఖమ్మం రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, మరో రాజ్యభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావ్, ఎమ్మెల్సీలు తాతా మధుసుధన్‌రావు, తకెళ్లపల్లి రవీందర్‌రావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కౌన్సిలర్ వీరపనేని రాధికబాబి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# రజక సంక్షేమమే ... ప్రభుత్వ ధ్యేయం

### దేశ చరిత్రలో వరికి రూ.500 బోనస్ సీఎం

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

*సత్తుపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతుందని, దీనిలో భాగంగా రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్‌ను ఇచ్చిన దేశ చరిత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తొలిసారిగా సత్తుపల్లి మండలంలోని సధాశివునిపాలెం, వేంసూరు మండలంలోని భీమవరం గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో

ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావులు రైతుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులు పండించిన వరి ధాన్యం సన్న రకం క్వింటాకు రూ. 500 బోనస్ ఇచ్చి దేశ చరిత్రలోనే

మొట్టమొదటిసారి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఆమె అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను

ప్రభుత్వం రైతులు మధ్య దళారుల భారిన పడకుండా సీజనల్‌లో ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎ గ్రేడ్ సన్న రకం వరి ధాన్యం క్వింటా రూ. 2320 చొప్పున, కామన్‌గ్రేడ్ సన్నరకం క్వింటా రూ. 2300 చొప్పున, వీటితో పాటు బోనస్ రూ. 500 చొప్పున నేరుగా రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చొప్పున రూ. 31వేల కోట్లు ప్రభుత్వం చెల్లించిందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రలజు మెచ్చే విధంగా ప్రజా రంజక పాలన అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశ పెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డా. రాఘమయి రైతులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, ఎంపిడివో సీహెచ్ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ కృష్ణ, ఏపిఎం సుబ్బారావు, ఏవో శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, వేంసూరు తహసీల్దార్ ఎంఎ రాజు, వేంసూరు ఏవో రాంమ్మోహన్‌రావు, ఏఈవోలు, ఐకేపీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.



# ప్రజావాణి ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

*కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**- గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు...**

1. టేకులపల్లి మండలం పానుగోతు తండాకు చెందిన భూక్యా మంగి తన భర్త బాలు వికలాంగుడని, తమకు సరైన ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం ఇల్లు కోసం పెట్టే ఏ పథకానికి అయినా తమను మొదటి విడతలోనే అర్హులుగా ప్రకటించాలని కోరుతూ చేసిన ధరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం హౌసింగ్ శాఖకు ఎండార్స్ చేశారు.

2. మణుగూరు విటల్‌రావు నగర్‌కు చెందిన రావుల కుమారస్వామి వికలాంగుడినైన తాను మణుగూరు మున్సిపాలిటీలో వాటర్ బిల్ కలెక్టర్‌గా, వాల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సమయంలో మేజర్ యాక్సిడెంట్ జరిగి విధులకు రాలేకపోయానని, మొన్నటి వరకు నా ఉద్యోగం నాకే ఇస్తామని ఇప్పుడు కలెక్టర్ లేదా సబ్ కలెక్టర్ దగ్గర నుంచి లెటర్ తెస్తేనే నీ ఉద్యోగం ఇస్తామని కమిషనర్ ఇబ్బంది పెడుతున్నారని, నా ఉద్యోగం నాకు ఇప్పించాలని కోరారు. ధరఖాస్తును పరిశీలించిన వెంటనే తగు చర్యలు నిమిత్తం మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు ఎండార్స్ చేశారు.

3. బొల్లోరిగూడెం న్యూ పాల్వంచ మండలంకు చెందిన బొల్లి రవి గృహజ్యోతి పథకం కింద జీరో బిల్ అందడం లేదని, మాకు ఫ్రీ కరెంట్ ఇప్పించాలని కోరారు.

4. బూర్గంపాడు గ్రామానికి చెందిన గోనెల బ్రహ్మం 0.1600 కుంటల పాస్ బుక్కులో తప్పులను సరిచేసేందుకు ధరఖాస్తు చేసుకున్నామని, ధరఖాస్తు చేసుకొని మూడు నెలలు కావస్తున్నా ఇంత వరకు ఎటువంటి పాస్‌బుక్ సిర కాలేదని తహసీల్దార్ కార్యాలయంలో ఈ విషయం గురించి అడుడగా కలెక్టర్ కార్యాలయంలో ఉందని, తన పాస్‌బుక్‌లో త్వరితగతిన తప్పులను సరిచేయించి న్యాయం చేయాలని కోరారు.

5. ఇల్లెందు మండలం సుదిమళ్ల దేగల నాగమణి కుటుంబ పోషణ నిమిత్తం టైలరింగ్ పనిచేస్తున్నామని, తమ వృత్తికి అవసరమైన కుట్టు మిషన్ కొనుగోలుకు రుణ సహాయం కోసం చేసుకున్న ధరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఎస్సీ సంక్షేమ శాఖకు ఎండార్స్ చేశారు.



# నేడు జిల్లా కేంద్రంలో సీఎం కప్ 2024 టార్చ్ రిలే ర్యాలీ

*కొత్తగూడెం, అక్టోబర్ 14 - ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కప్ 2024లో భాగంగా ఎల్‌బీ స్టేడియం హైదరాబాద్ నుంచి టార్చ్ రిలే ర్యాలీ అక్టోబర్ మూడవ తేదీ ఎల్బీ స్టేడియంలో



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ ర్యాలీ 33 జిల్లాల్లో పర్యటిస్తూ ములుగు జిల్లా నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి మంగళవారం ప్రవేశించడం జరుగుతుంది. ఈ టార్చ్ ర్యాలీకి ఆహ్వానం పలుకుతూ మంగళవారం ఉదయం 6 గంటలకు కొత్తగూడెం సెంట్రల్ పార్కు నుంచి ప్రకాశం స్టేడియం వరకు టార్చ్ రిలే ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు, పీఈటీలు, పీడీలు, అన్ని క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థులు, యువజన సంఘాలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.,

# మిర్చి వ్యాపారి ఒక కోటి రూపాయలకు ఐపీ దాఖలు

*ఖమ్మం లీగల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

నగరంలో పంపింగ్‌వెల్‌రోడ్‌కు చెందిన పొన్నెబోయిన శ్రవణ్‌కుమార్ రూ.1,42,00,000/-రూపాయలకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. కార్తికేయ ఎంటర్ ప్రైజస్ అనే పేరుతో మిర్చి వ్యాపారాన్ని చేశాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడంకోసం అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఈ వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో రుణదాతల నుంచి ఒత్తిడి తీవ్రం కావడంతో మొత్తం ఏడుగురిని ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది అయిన జె.పాపారావు ద్వారా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళాదారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

# మణుగూరులో నేడు మంత్రి పొంగులేటి పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్14 :*

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం మణుగూరు మండలంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యాక్రమాలకు శంకు స్థాపనలు



నిర్వహి ంచనున్నారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు మధ్యాహ్నం 03:45 నిమిషాలకు ఆశ్రమ బాలికల హైస్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీ హాల్ నందు 04:00 గంటలకు పినపాక నియోజకవర్గం అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అటవీ అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్యలు హాజరవుతున్నారని, ఈ పర్యటనలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మిత్రపక్షాల నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని సోమవారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిర్నాకీ నవీన్ తెలిపారు.

# నీటి కొరతతో ఎండిపోతున్న పోలాలు

## -దెబ్బతిన్న వరి పంటకు నష్టపరిహారం అందించాలి

## -తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండలంలోని లక్నవరం చెరువు కింద శ్రీరామ్ పతి కాలువ చివరి ఆయకట్టు దాదాపు 150 ఎకరాల వరి పంట పొలాలు ఎండిపోయిందని సోమవారం నాడు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిపోయిన పంటలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ నీటి కొరతతో దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరాంపతి కాలువ నీరు చివరి ఆయకట్టు నీరు అందలేదని చివరి ఆయకట్టుకు నీరు అందకముందే కాల్వకు గండి పడి రైతుల పొలాలు ఎండిపోతున్నాయి. అంతే కాకుండా శ్రీరాంపతి కాలువ నుండి అక్రమంగా 250 మోటార్లతో అక్రమ సాగు చేయడం వల్ల వాస్తవ ఆయకట్టుకు రైతులకు నీరు అందడం లేదని పేర్కొన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వం పదేళ్లలో కాలువలకు మరమ్మత్తుల కోసమైనా, షిల్ట్ తీయడం కోసమేనా ఒక్క రూపాయి కూడా కట్టించలేదన్నారు. ఈ విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మరి ములుగు జిల్లాకు సీతక్క మంత్రిగా ఉండి కాలువల మరమ్మత్తులకు డబ్బులు కేటాయించకుండా షిల్ట్ తీయకుండా నేటి వరకు కూడా నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. వెంటనే మంత్రికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కాలువ గండి పూడ్చిన రైతులకు నీరు వచ్చే అవకాశాలు కూడా లేవని పేర్కొన్నారు. ఇప్పుడు ఎండిపోయిన పొలాలకు నీళ్లు వచ్చిన ఈ పొలాలు పూర్తిగా ఎండిపోయాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఎకరాకు 30 వేల పెట్టుబడి పెట్టారని పేర్కొన్నారు. అధికారులు ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి ఎకరాలకు 50 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని ఎడల భవిష్కత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిళ్ల చిట్టిబాబు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, రైతులు రసపుత్ రవి, పుప్పాల రాజన్న, మారబోయిన సారయ్య, కోటి, బానోతు బాలు, శ్రీను తదితర రైతులు పాల్గొన్నారు.



## దాత సహకారంతో పోషక పానియాలు అందజేత

*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా ఎస్.హెచ్.ఈ.పి.ఎ.ఆర్.డి(ఎన్‌జిఓ) ఫ్లడ్ రిలీఫ్ సెంటర్ సిఈఓ రొయ్యూరు సురేష్ దాత సహకారంతో మండల పరిధి



ముల్కనూరు పంచాయితీ పరిధిలో పోషక విలువలున్న పోషకపానియాలను అందజేశారు. జిల్లా ఫ్లడ్‌రిలీఫ్ సెంటర్ సిఈఓ రొయ్యూరు సురేష్ అందించిన పోషకపానియాలను సోమవారం మాజి ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్ ఆద్వర్యంలో ఇంటింటికి అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు 3లక్షల విలువైన శీతల పోషక పానియాలను ముల్కనూరు పంచాయితీ పరిధి ఇంటింటికి అందజేయడం జరిగిందని తెలిపారు. మానవతాదృక్పథంతో ఆలోచించి గ్రామీణప్రాంత ప్రజలకు ఏదో ఒక సహకారం చేయాలనే ఆలోచనకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిద్దబోయిన జనార్ధన్, సయ్యద్ హకీమ్, కొమ్మనబోయిన సతీష్, గొట్టిపర్తి మదార్, పోతుల వెంకన్న, కొత్తపల్లిసందీప్ కుమార్, ఎద్దురవి, కొంగరాము, మంకిడి రామారావు, తదితరులున్నారు.

# గ్రేటర్ వరంగల్‌లో డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విపి.గౌతమ్ పర్యటన

## లాండ్రోమార్టు పోతన ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పరిశీలన

## ఐసిసిసి సెంటర్ పనితీరును అడిగి తెలుసుకున్న డిఎంఎ

## పాల్గొన్న నగర మేయర్, కమిషనర్, ఉన్నతాధికారులు

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విపి.గౌతమ్ జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి సోమవారం సందర్శించి పనితీరు పరిశీలించారు.

నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ విపి.గౌతమ్, కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి సోమవారం వరంగల్ పోతన నగర్‌లోని ల్యాండ్రోమార్టు (మాడ్రన్ దోబీఘాట్) సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

సమర్ధవంతంగా చెత్త నిర్వహణ చేపట్టడండి

సమర్ధవంతంగా చెత్త నిర్వహణ చేపట్టాలని డిఎంఎ విపి.గౌతమ్ అన్నారు. సోమవారం నగర పరిధి పోతన నగర్‌లో గల లాండ్రో మార్టు, ట్రాన్స్ఫర్ స్టేషన్లను మేయర్ గుండు సుధారాణి, డిఎంఎతో పాటు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమర్ధ నిర్వహణకు దిశా నిర్ధేశం చేశారు.

ఈ సందర్భంగా లాండ్రో మార్టును క్షేత్రస్థాయిలో పరిశీలించిన డిఎంఎ యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లాండ్రో మార్టు యందు రజక సంఘాలతో పాటు రజక సంఘానికి చెందిన స్వయం సహాయక మహిళా సభ్యులకు సుమారు 100 మందికి ఉపాధి కల్పించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సెకండ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు పరిశీలించి గృహాల నుంచి సేకరించిన చెత్తన కంపాక్టరబిన్‌లోకి పంపడంతో పాటు దశల వారీగా కొనసాగే తీరును పరిశీలించి పక్కాగా జరగడానికి పలు సూచనలు చేశారు. స్వచ్ఛ ఆటో ఓనర్ కం డ్రైవర్ లతో చెత్త సేకరణ తరలింపు విధానం గురించి అడిగి తెలుసుకుని ప్రతి రోజు ఎంత పరిమాణంలో చెత్త సేకరిస్తున్నారు. తరలింపు సమయంలో చెత్త కింద పడకుండా వాహనంపై కవర్ ఉంచుతున్నారా తదితర అంశాలు అడిగి తెలుసుకన్నారు. అంతకు ముందు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించి పనితీరును అడిగి తెలుసుకున్నారు.


ఈ సందర్భంగా నిర్వాహకులు ఐసిసిసి పనితీరును వివరిస్తూ వేరియబుల్ మెసేజ్ డిపిస్లే పెలికాన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, జిఐఎస్ డేటా సెంటర్ ఇన్స్‌పెక్షన్, కమాండ్ క ంట్రోల్ సెంటర్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎన్విరాన్మెంటల్ సెన్సార్ సిస్టం, పనితీరును వివరించారు.

డిఎంఎ విపి.గౌతమ్‌మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కెమెరాలు పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఏసిటిఎస్, ఎన్ఫోర్మెంట్ సిస్టమ్‌ను పోలీసులే మానిటరింగ్ చేయాలని ఇందు కోసం ఆ సిస్టమ్‌ను వారికి అప్పగించాలని డిఎంఏ కోరగా వా వారం రోజుల్లో అందజేస్తామని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ కోసం కేటాయించిన వాహనాలను వేరే చేయాలని, వాహనం ట్రాన్స్ ఫర్ స్టేషన్‌కు గాని డంప్ యార్డుకు వెళ్లిన వాహనాలను బల్దియా అధికారులు ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని, వాహనాలకు సంబంధించి సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అందజేయాలని, జిడబ్ల్యుఎంసి నుంచి మానిటరింరగ్ కోసం అధికారిని కేటాయించి మానటరింగ్ సజావుగా సాగేలా చూడాలని డిఎంఎ అన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఆర్‌డిఎంఎ ఎ.సాహిద్ మసూద్, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ఈలు రాజయ్య, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, ఇన్‌ఛార్జి సిపి రవీందర్ర, రాడేకర్ డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి రవీందర్, ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ మహేందర్ రెడ్డి, డిఎంసి రజిత రాణి, రేణుక, టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరుకున్న సీఎంకప్ క్రీడాజ్యోతి...

-ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన టార్చ్ ర్యాలీ...

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-జెండా ఊపి క్రీడాకారుల టార్చ్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే..

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపలి

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం జిల్లాకు వచ్చిన క్రీడాకారుల ర్యాలీ గురించి ఆయన మాట్లాడుతూ సీఎం కప్ గురించి గ్రామీణ ప్రాంత యువతకు అవగాహన కల్పించి, గ్రామీణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, క్రికెట్, పుట్‌బాల్ అంశాలలో ఈనెల 21వ తేది నుండి డిసెంబర్ 5వ తేది వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని మన జిల్లాకు క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్బుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. క్రీడలపై అవగాహన కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్టోబర్ 3వ తేదిన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రభుతపరంగ క్రీడాకారులకు ఒక బస్సును ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో అవగాహన కొరకు తిరుగుతూ ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. ఈ నెల 21వ తేది నుండి గ్రామ మండల, జిల్లా స్థాయిలో జరుగనున్న క్రీడా పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడా కారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుంది కాబట్టి జిల్లాలోని క్రీడాకారులు సీఎం కప్పు క్రీడల్లో పాల్గొనేందుకు సన్నద్దమై గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు దేశ స్థాయి వరకు పెరిగే విధంగా సీఎం కప్పు ద్వారా ప్రభుతపరంగా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. భూపాలపల్లి ర్యాలీ అనంతరం ములుగు జిల్లాకు బయలుదేరి వెళ్లిన క్రీడాకారుల టార్చ్ ర్యాలీ. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి జైపాల్ నాయక్, డిఎస్పీ సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, నోడల్ అధికారి మధు, హకీంపేట స్పోర్ట్స్ అధికారి రతన్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ స్పోర్ట్స్ పరిపాలన అధికారి ఏఎస్ గోకుల్, ఖమ్మం అట్లెటిక్ అకాడమీ కోచ్ ఎం.డి గౌస్, పిఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ఆర్జీలు సకాలంలో పరిష్కరించండి

## జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను విభాగాల వారీగా అధికారులకు వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటి వరకు ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను అన్ని విభాగాల వారీగా ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్‌లపై సమీక్షించి ఆయాశాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కె.రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజిరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్, కుమార్ గౌడ్, ఇన్‌ఛార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు సిహెచ్‌సిని బాగుచేయండి

గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

రోగులకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యం రాజ్యమేలుతున్న గూడూరు సిహెచ్‌సిని బాగు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎంసిపిఐయు గూడూరు మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం స్థానిక తహసిల్ కార్యాయంలో ఆ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ మండలమైన గూడూరులో ఉన్న సిహెచ్‌సిలో ఏడుగురు వైద్యులు ఉన్నప్పటికీ వారు వంతుల వారీగా డ్యూటీలు చేస్తూ ప్రజలకు సక్రమంగా అందుబాటులో ఉండడం లేదని వారు తమ వినతిపత్రంలో ఆరోపించారు. ప్రస్తుత సీజన్‌లో విష జ్వరాల బారిన పడుతున్నవారి సంఖ్య ఎక్కువగా ఉండి ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం క్యూ కడుతున్నారని, సమయానికి డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని, అదేవిధంగా టెస్టుల కిట్టుల పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో లేక జ్వర పీడితులు పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారన్నారు. గూడూరు సిహెచ్‌సిలో బెడ్స్ సరిపోక కొన్ని సందర్భాల్లో ఒకే బెడ్‌ను ఇద్దరు, ముగ్గురు రోగులు పంచుకోవాల్సి వస్తున్నదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తరచుగా ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నప్పటికీ డాక్టర్ల పనితీరు మాత్రం మారడం లేదని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు ధృష్టి సారించి గూడూరు సిహెచ్‌సిలో పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని, టెస్టు కిట్లు అందు బాటులో ఉంచాలని, డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, బండారి సత్యం ఉన్నారు.



# అంకితభావంతో విదులు నిర్వర్తించాలి

## : విద్యుత్ ఏఈ సింధు

నెల్లికుదురు,అక్టోబర్ 14, ప్రభాతవార్త

విద్యుత్ సంబందిత విదులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని నెల్లికుదురు సెక్షన్ విద్యుత్ ఏఈ



సిందూ సిబ్బందికి సూచించారు.సోమవారం మండలంలోని వివిద గ్రామాలకు నూతన జె లింగారెడ్డి లైన్ ఇన్సు పెక్టర్‌గా,మంగిలాల్,బైరుపాక వెంకన్నలు లైన్‌మెన్లుగా విధుల్లో చేరగా వారికి సంబందిత పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసీ..327 డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె పాష,ధరావత్ సికిందర్,పి నాగరాజు,కార్యనిర్వాహణ కార్యదర్శి పసుపులేటి మధు,సునీల్,జాంగిర్ పాష,బంధు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

నర్సింహులపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల మేరకు ఏలాంటి అనుమతులు లేకుండా అకేరువాగు పరివాహాక ప్రాంతాలైన కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, అక్కిరాల గ్రామాల నుండి ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ అన్నారు.సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుకను తొలుకొవడానికి ప్రభుత్వ అనుమతి అవసరమ న్నారు.అనుమతి తీసుకుంటెనే ఇసుకతను తొలుకోవాలని,ఇందుకు విరుద్దంగా ప్రవర్తించే కేసులు తప్పవని హెచ్చరించారు.

# కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం కోసం వినతి

నడికూడ,ప్రభాతవార్త:

గ్రామాల్లో కోతుల బెడద ఉన్నందున నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో కోతుల బెడద నుండి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని గ్రామంలోని కొంత మంది యువత గ్రామ కార్యదర్శికి గ్రామపంచాయతీలో వినతి పత్రం ఇచ్చారు.కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.గ్రామ



సభలో ఇదే సమస్యను ప్రధాన అంశంగా తీసుకొని గ్రామ పెద్దలతో మాట్లాడి కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కార్యదర్శి కరుణాదేవి తెలిపారు.

# డంపింగ్ యార్డును సందర్శించిన సీడీఎంఏ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మున్సిపాలిటీలలో చెత్త నిర్వహణ సరిగా ఉండాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డైరెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. సోమవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) వీపీ గౌతమ్ అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జనగామ పట్టణంలోని డంపింగ్‌యార్డు, డీఆర్‌సీసెంటర్, రంగప్పచెరువు, రెండు పడక గదులను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సీడీఎంఏ వీపీ గౌతమ్ మాట్లాడుతూ డంపింగ్ యార్డను ముందుగా పరిశీలించి చెత్త నిర్వహణ సరిగా ఉండాలని, సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు బయో మైనింగ్ ప్రక్రియ పూర్తిచేసి దానిని తరలించాలన్నారు. డీఆర్‌సీ సెంటర్ గురించి మాట్లాడుతూ పేరుకపోయిన పొడిచెత్తను త్వరగా తరలించాలన్నారు. వర్మీకంపోస్టు షెడ్‌లోనే ఎరువును తయారు చేయాలన్నారు. రంగప్పచెరువును సందర్శించి చెరువు అభివృద్ధికోసం చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలను పంపించాలన్నారు. అదేవిధంగా చాకలి ఐలమ్మనగర్, మూడవ విడత ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం కాలనీలో నిర్మిస్తున్న రెండుపడక గదులను పరిశీలించి నిధులకు కొరత లేదని, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను సీడీఎంఏ ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కుక్కలు-కోతుల దాడినుంచి రక్షించాలని కలెక్టరేట్ ముందు ధర్నా

జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని జనగామ పట్టణంలో కుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ పసి పిల్లలపై, మహిళలపై దడిచేస్తుండడంపట్ల సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందచేశారు. ఈసందర్భంగా కుక్కలు, కోతుల స్వైరవిహారంతోపాటు పిల్లలు, మహిళలపై దాడులనుంచి ప్రజలను రక్షించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిదగోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్‌చేశారు. అనంతరం పట్టణ కమిటీ సభ్యులు కల్యాణం లింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారులు, పాలకుల నిర్లక్ష్యంవల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని, కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఇండ్లలోకి చొరబడుతున్నాయని అడ్డగించిన వారిప దాడులుకూడా చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. వీధులలో వ్యాపారం చేసుకునే చిరువ్యాపారులు సైతం కూరగాయలు, పండ్ల బండి వారు కోతుల దాడులపట్ల వారి వ్యాపారాలు దెబ్బతింటున్నాయన్నారు. అదేవిధంగా వీధికుక్కల స్వైరవిహారంతో చిన్నారులు గాయాలపాలవుత ున్నారని, వాహనాలపై వెళ్లుతున్న ప్రజలపైకూడా కుక్కలు వెంబడించడంపట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈవిషయమై మున్సిపల్ అధికారులకు అనేకమార్లు విన్నవించినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ కుక్కలు, కోతుల నివారణకోసం చర్యలు చేపట్టాలని వారు ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సీపీఎంజిల్లా కమిటీ సభ్యులు సుంచ విజేందర్, ఎండి.అజారుద్దీన్, లలిత, కళ్యాణి, ఉపేందర్, ప్రశాంత్, మునీర్, లక్ష్మీనరసింహారెడ్డి, పద్మ, రజిత, కనకాచారి, కుమార్, పద్మ, భవాని, రజిత, సుధాకర్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిల్పూరు, అక్టోబరు 14 ప్రభాతవార్త :



చిల్పూరు మండలకేంద్రంలో జడ్పీ పాఠశాలలో 2010-11బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాలలో పదమూడేళ్ల అనంతరం కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించఆరు. ఈసందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువుచెప్పిన ఉపాధ్యాయులను మర్యాదపూర్వకంగా పిలిపించి వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులు పొంఆరు. ప్రధానోపాధ్యాయుడు తాళ్లపల్లి శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, శైలజ, విజయలక్ష్మీ, పద్మజ, పావని, విద్యార్థులు తాళ్లపల్లి పల్లవి, ప్రవల్లిక, మానస, నవ్య,కుమార్, వెంకటరమణ, కోటిలింగం, భాస్కర్, జాన్, భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

**- ఇరవైరోజులుగా 9వార్డులో డ్రేనేజీ తీయని దుస్థితి**

**-ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు**

జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలో గిర్నిగడ్డ ప్రాంతంలో ఉన్న 9వ వార్డులో మున్సిపాలిటీ సిబ్బంది గత ఇరవై రోజులుగా డ్రైనేజీలు శుభ్రం చేయడంలేదని, దీంతో డ్రైనేజీలు చెత్తాచెదారంతో పేరుకపోయినట్లు స్థానిక వార్డు ప్రజలు మహమ్మద్ అన్వర్‌పాషా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రజలు మలేరియా, డెంగ్యూతోపాటు పలు విషజ్వరాలతో ఇబ్బందులకు గురవుతున్నారని, దారిపొడవునా పిచ్చి చెట్లు, గడ్డి పెరిగిపోయి అందులోని పాములు, విషపురుగు వస్తున్నాయని తెలిపారు. ప్రజలు రోగాలకు గురవుతున్నా ఇరవై రోజులుగా డ్రైనేజీలను శుభ్రం చేయకుండా మున్సిపల్ సిబ్బంది పట్టీ పట్టనట్లు వ్యవహరించడంతో చెత్తాచెదారం పేరుకపోయి దోమలు, ఈగల స్వైరవిహారంతోపాటు దుర్గంధం వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి 9వ వార్డుతోపాటు జిల్లాకేంద్రంలోని ప్రతీ వార్డులో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి వార్డులను శుభ్రంగా ఉండేవిధంగా స్వచ్ఛభారత్ స్వచ్ఛవార్డుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో మహమ్మద్ అన్వర్‌పాషాతోపాటు ఎండి.యాకుబ్‌పాషా, ఎండి.లేబెల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్యమేళ

బచ్చన్నపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :




రాష్ట్ర వైద్యవిధాన్ పరిషత్ కమిషనర్ డా.అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం సామాజిక ఆరోగ్యకేంద్రం బచ్చన్నపేట ప్రత్యేక డాక్టర్లచే ఆరోగ్య మేళ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్యుడు, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డా. ఆదిలక్ష్మీ, నేత్ర వైద్యనిపుణులు డా.అరుణ, డా.సృజన, డా.సది సుదర్శన్‌రెడ్డి, వైద్యబృందం పాల్గొన్నారు. ప్రతీనెలా రెండవ శనివారం దసరా రావడం వల్ల సోమవారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతీనెల రెండవ శనివారం జరిగే ఆరోగ్య శిబిరంను ప్రజలు వినియోగించుకోవాలని డా.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రజాసమస్యల పరిష్కారంకోసం చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రజలు అందించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్‌లో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి పదిహేడు దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని పలు సమస్యలపై బాధితులు అదనపు కలెక్టర్‌కు దరఖాస్తులు సమర్పించారు. ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులను సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీఓ వసంత, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :

జనగామ మండలం చౌడారంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో భర్తీచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు విద్యార్హతలు 7వ తరగతి చదివి ఉండాలని, వీరి వేతనం రూ.9,750 ఉంటుందన్నారు. ఈ పోస్టుకు జనగామ మండలానికి చెందిన అర్హత గల మహిళా అభ్యర్థులు ఈనెల 17వ తేదీ సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9010931250 / 8985027380 నంబర్లను సంప్రదించాలన్నారు.

## రజకసంఘం ఆధ్వర్యంలో వాసంతి కి ఘనసన్మానం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్టేషన్‌ఘన్‌పూర్ రజక సంఘం ఆధ్వర్యంలో పొన్న వాసంతి ఏఈఈ గా ఉద్యోగం సాధించడంపట్ల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన పొన్న రేణుక-రాజశేఖర్ దంపతుల కుమార్తె వాసంతి ప్రొ.జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటీలో బీటెక్ చదవి జనగామ జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తుంది. ఈ క్రమంలోనే వాసంతి ఉన్నత ఉద్యోగానికి పరీక్షరాసి ఏఈఈగా ఉద్యోగం సాధించడంపట్ల సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రజక సంఘం పెద్దమనిషి పొన్న ఉపేందర్, పొన్నరవి, పొన్న మధుకుమార్, ఎలిషాల రాజేశ్వర్, పొన్న వెంకటయ్య, పొన్న భిక్షపతి, పొన్న సత్యనారాయణ, పొన్న శేఖర్, పొన్న దుబాయ్‌శ్రీను, పొన్నరాజు, రమేష్, రాజు, పెద్దరాజు, గౌతమ్, జైచందర్, రమేష్, మచ్చశ్రీను, కొండన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రొ.సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

*నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ఎండి మహబూబ్అలీ నిర్వహణలో కార్యక్రమం నిర్వహించారు. టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి మాట్లాడుతూ ప్రొ.సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాడైనా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నయకత్వం వహించాడని ప్రజాస్వామ్యంకు తెలంగాణ రాష్ట్రం ఎందుకు అవసరమో యావత్తు సమాజానికి తెలియపరుస్తూ తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఉద్యమకేరటం అన్నారు. ప్రస్తుత అసమానతల సామాజిక వ్యవస్థను సమూలంగా మార్చాలని తాడిత పీడిత ప్రజలైన దళితులు ఆదివాసీల విముక్తి కోసం నిరంతరం తపించిన వ్యక్తిని కేంద్ర ప్రభుత్వం జీర్ణించుకోలేక 90 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ జి.ఎస్ సాయిబాబాను ఉప చట్టం అక్రమ కేసులు పది సంవత్సరాలు జైల్లో నిర్భందించింది. రాజ్యం




పెట్టిన అక్రమ కేసులన్నీ బుటకం అని నిర్దోషిగా బయటకు వచ్చారు. జైలులో నిర్బంధాన్ని ప్రయోగించి తీవ్ర అనారోగ్యం పాలు చేసి హత్య చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని అన్నారు. ఆ తర్వాత ప్రజా సంఘాల బాధ్యులైన బీ.సమ్మయ్య, సిపిఎం బాధ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సమాజం హితం కోసం పనిచేస్తున్న కమ్యూనిస్టులను ప్రజాస్వామిక వాదులపై నిర్బంధ విధానాలను అవలంభించటాన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. తర్వాత కళ్ళేపెల్లి ప్రణయ్‌దీప్, ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్న ఒక దళిత మేధావి ప్రొఫెసర్ జీఎస్ సాయిబాబాను అనేక కేసులు పెట్టి అనారోగ్యానికి గురిచేసి చనిపోయే ముందు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆయన మరణానికి ఎమ్మార్పిఎస్ జోహార్లు అర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాధ్యులు ఎం.గోవర్ధన్, న్యూడెమాక్రసీ బాధ్యులు ఈ.రాజేందర్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎండి.జావిద్, డీటీఎఫ్ బాధ్యులు ఈ.వెంకటేశ్వర్లు, గిరగాని శ్రీనివాస్, బీసీ టీచర్స్ సంఘం కే.కుమారస్వామి, సిపిఎం ఏ.ప్రభాకర్, ఏపీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అక్కపెల్లి రమేష్, సిపిఐ ద్యాగల శ్రీను, బీసీ సంఘం బాధ్యులు పైడి, సిపిఐఎంఎల్ పాలక కవిత, కే.లక్ష్మయ్య, ఎండి. సందాని, కందికొండ కుమార్, ఎర్ర సాయిచంద్, దళిత హక్కుల పరిరక్షణ వేదిక చిన్నపెల్లి నర్సింగం, హన్మకొండ శ్రీధర్, సిపిఎం తదితర నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# వామపక్ష సామాజిక ఐక్యతను బలోపేతం చేద్దాం

**-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

*నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త*




వామపక్ష సామాజిక ఉద్యమాలకు బలోపేతం చేసే దిశలో కార్యకర్తలు కృషి చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ కలకోట్ల యాదగిరి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాధగోని రవి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద ప్రమాదంల పెరిగిందని అట్టడుగు వర్గాల ఉన్న సామాజిక తరగతులకకు పెను ప్రమాదం పొంచి ఉందని రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయకుండా పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టే విధానాలకు పాల్పడుతున్నారని ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ప్రజా ఉద్యమాలను వ్యక్తులను అణిచివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దోపిడి విధానాలను నిరసిస్తూ సామాజిక అనుచవేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు కదిలి ప్రజా ఉద్యమాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.క్రమంలో పీడిత పక్షాల ప్రజా గొంతుక ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా వర్తమాన రాజకీయలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అంశంపై తమ స్థాయిలో చర్చనీయాంశం చేయలని గ్రామస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు ప్రారంభ సూచికగా ఈనెల 17న మచ్చాపురంలోని ఓంకార్ గారి 150 ఫీట్ల స్థూపం దగ్గర వర్ధంతి సభ నిర్వహించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, పార్టీ కేంద్రా కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, జిల్లా నాయకులు మహమ్మద్ రాజా సాహెబ్, కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, అప్పనపురి నర్సయ్య, దామ సాంబయ్యలతో పాటు జిల్లా కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# నేతాజీ గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ఖానాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



నేతాజీ గురుకుల విద్యాలయం ఖానాపురంలో చదువుకున్న ఎస్ఎస్‌సి 2003- 2004 బ్యాంచ్ విద్యార్థులు 20 సంవత్సరాల అపూర్వ కలయిక పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులు మాకు అందించిన విద్యాబుద్దులు గురించి మిత్రులందరు చర్చించుకుంటూ ఆనందంగా గడిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామని మనోధైర్యాన్ని కల్పిస్తున్న మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు, అనంతరం మాకు విద్యను అందించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు. విద్యని ధనాన్ని ఎవరు దొంగలించలేరు. మనిషి జీవనశైలి, సమాజంలో ఆరోగ్యం, ఎక్కువగా మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే అనార్థల గురించి, వివిధ అంశ్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేతాజీ గురుకుల విద్యాలయం స్థాపకులు సుబ్బారావు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నాయుడు, ఉపాధ్యాయులు మోషయ్య, రాములు, అనాటి విద్యార్థులు రామకృష్ణ, శివ, నరేష్, మనోహర్, బాలరాజు, దేవేందర్, సుధీర్, పరమేశ్వర్, రమేష్, సదానందం, నగేష్, సంపత్, రాజు, ఐలేష్, మోహనకృష్ణ, శివరాం, శివకుమార్, శ్రీనివాస్, భరత్, సురేష్, అశోక్, రవి, ఎజాస్, మదర్, భాస్కర్, రాజ్‌కుమార్, ఎల్లస్వామి, హిమబిందు, పద్మావతి, అరుణ, శ్రీలత, స్వాతి, సంధ్య, సృజన, స్రవంతి, మల్లికాంబ, సుమలత, నిరోష, అనిత, మంగమ్మ, సరోజన, రాధిక, హేమ, రాజమణి, రాణి, స్వప్న, ముంతాజ్, అబేద, సరిత పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

*ఖానాపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

పేకాట ఆడుతున్న నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. నమ్మదగిన సమాచారం ప్రకారం మనుబోతులగడ్డ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం ప్రకారం వెళ్లగా అక్కడ పేకాట అడుతున్న ఇదే గ్రామానికి చెందిన గుర్రం సదయ్య, వల్లెపు చంద్రయ్య, బీసు రవి, ఎస్‌కే. జాషర్‌ల వద్ద నుండి 7650 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

# జడ్పిహెచ్ఎస్ బాంజిపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



జడ్పిహెచ్ఎస్ బాంజిపేటలో 2007-2008 సంవత్సరంలో పది పూర్తయిన పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ గోపు మమత ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కోడెం ఈశ్వరమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. దాదాపు 16 సంవత్సరాల కిందట విద్యాభ్యాసాన్ని కొనసాగించి ఎసెస్సీ ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులంతా కలిసి వారి పూర్వ జ్ఞాపకాలు వారికి పాటశాలలో, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గత విద్యార్థి దశ నుంచి వారి వైవాహిక జీవితం, ఆలనా పాలనా విద్యాభ్యాసాలు, వారి జీవితంలో నిలదొక్కుకున్న విధానం తదితర అంశాలు ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాగిత యాకయ్య, కుంచారపు రాంరెడ్డి, మహమ్మద్ మస్తాన్, అంకేశ్వరపు కుమారస్వామి, రాంరెడ్డి, మహమ్మద్, మస్తాన్, అంకేశ్వరపు కుమారస్వామి, రాపాల అశోక్, అంబిరరూ సోమయ్య, విద్యార్థులు రాజేందర్, అలీ, బి.అనిల్, సుమన్, నాగరాజు, ఎం.అనిల్, రాజు, సందీప్, మధూకర్, భాస్కర్, మానస, నవిత, సునీత, కల్పన, రజిత, లావణ్య, సలేంద్ర మమత, దివ్యశ్రీ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణచైతన్య జన్మదిన వేడుకలు

*చెన్నారావుపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కొసవాడ యూత్ కృష్ణ చైతన్య యువ సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన అభిమానులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య తల్లిదండ్రులు కంది సుధ- వెంకట్‌రెడ్డి, సోదరుడు కంది రవి చైతన్యరెడ్డి, యూత్ సభ్యులు ఉప్పునూతుల రాజు, ననుమాస సాయి, రాయరాకుల శ్రీకాంత్, బర్ల రాకేష్, ఉప్పుల రాజు, ఎదురబోయిన ప్రవీణ్, రాకం యశ్వంత్, ప్రదీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి శోభయాత్ర

*నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అంగ రంగ వైభవంగా దేవీనవరాత్రి ఉత్సవములు ముగించుకొని అమ్మవారిని కోలాట ఆటలతో, బోనాల ఆటలతో అమ్మవారి ఊరేగింపు శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ అద్యక్షులు అంచూరు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, వంగేటి గోవర్ధన్, పబ్బ రమేష్, వేముల రాజు, బాల విజయ్, రాయపూడి హరికృష్ణ, మాదారం చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ లక్ష్యాలను నూరు శాతం సాధించాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

సిఎంఆర్ లక్ష్యాలను నూరు శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సిఎంఆర్, ఖరీప్ దాన్యం కేటాయింపు, మిల్లులు, ట్యాగింగ్, మార్కెట్ కమిటీ లైసెన్సులు తదితర అంశాలపై పైర సరఫరాలు, మార్కెటింగ్, సహకార శాఖ, రైస్ మిల్లర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఇప్పటి వరకు సిఎంఆర్ లక్ష్యం 77.46 శాతం పూర్తి చేశామని,మిగిలిన లక్ష్యాన్ని ఈనెలాఖరులోపు పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సిఎంఆర్ ప్రక్రియపై కార్యాచరణ ప్రభుత్వ ఆదేశాలు మేరకు మిల్లర్లు మార్కెట్ కమిటి లైసెన్స్ పొందాలని అన్నారు. మిల్లర్లు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడం ద్వారా ధాన్యం సేకరణ, బియ్యం సరఫరా సక్రమంగా జరుగుతుందని ఆయన అన్నారు. సిఎంఆర్ లక్ష్యాలను సాధించడం చాలా ముఖ్యమని, ప్రభుత్వానికి సహకరించడం ద్వారా రైతుల ప్రయోజనాలను కాపాడగలరని కల్టెర్ తెలిపారు. సిఎంఆర్‌లో పాల్గొనే ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా రెండు



వేర్వేరు రిజిస్టర్లను నిర్వహించాలని అన్నారు. ఏ సమయంలోనైనా పరిశీలనకు అందించాలని పేర్కొన్నారు. దాన్యం కోనుగోలు కేంద్రాల నుండి దాన్యం స్వీకరించొద్దని, కేటాయించిన మేరకు మాత్రమే దాన్యం స్వీకరించాలని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకంలో జాగ్రత్తలు పాటించాలని, టోకెన్ కేటాయించాలని తెలిపారు. ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయడానికి తగినంత స్థలంతో పాటు దిగుమతి చేసేందుకు హమాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ డిఎం కనక శేఖర్, సహకార అధికారి వాలియా నాయక్, రైస్ మిల్లర్లు సంగం అధ్యక్షులు తిరుపతి, రైస్ మిల్లు యజమానులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## ప్రజల ఫిర్యాదులు పరిష్కరించాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



పోలీసులు సత్వరంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 12 మంది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

## జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### -బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్

*మహాదేవపూర్(కాటారం), అక్టోబర్ 14, ప్రభాతవార్త*



వరంగల్ దేశాయిపేటలోని మెయిన్ రోడ్ వద్ద ఉన్న మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్ చేశారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...శనివారం రాత్రి మద్యం మత్తులో కొంతమంది దుండగులు జోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసి తలను విరగొట్టారని, విషయం తెలుసుకున్న వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ప్రత్యేకంగా పూలే విగ్రహాన్ని తెప్పించి ప్రతిష్టించారని అన్నారు. ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా కొత్త విగ్రహాన్ని ప్రతిష్టింపజేసిన వరంగల్ ఏసీపిని, పోలీసులను బీసీ సంఘాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో రెండు సంవత్సరాల క్రితం ఇదే స్థలంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొంతమంది ధ్వంసం చేశారని, అప్పటి సీఐ నిందితులను పట్టుకుంటామని హామీ ఇచ్చి, విగ్రహానికి మరమ్మతులు చేయించినా కానీ నిందితులను పట్టుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, మహనీయుల విగ్రహాలు ఉన్న అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్ చేశారు.

## 2 లక్షల 50 వేల ఎల్ఓసీ మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

*మహాదేవపూర్(కాటారం), అక్టోబర్ 14, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజవ వర్గంలోని మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి సుప్రియకి రూ. 2,50,000 ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. సోమవారం మంథని నియోజకవర్గం మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందన సింగిరెడ్డి సుప్రియ గారికి హెడ్ సర్జరీ చికిత్సకు సంబంధించిన (2లక్షల 50వేల ఎల్ఓసి) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ. 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు వారికి హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగిందని తెలిపారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకం

### -మహాదేవపూర్ సిఐ రామచందర్ రావు

### -పెద్దంపేట గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

*మహాదేవపూర్(కాటారం), అక్టోబర్ 14, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో సోమవారం మహాదేవపూర్ పోలీసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను మహాదేవపూర్ సీఐ రామచందర్ రావు, ఎస్ఐ కె.పవన్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...నేర నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. నిందితులు, అనుమానితులను గుర్తించడంలో, కేసుల చేదనలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణకు అందరూ సహకరించాలని, నిఘా నేత్రాలతో ప్రజలకు మరింత రక్షణగా ఉంటుందన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే నిషేదిత పదార్థాలైన గుడుంబాను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని తెలిపారు. అలాగే ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా, అన్ని వేళలా పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు యువకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

*చిట్యాల, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. దేశానికి బోధిసత్వ గౌతమ బుద్ధుడు చూపిన మార్గమే గొప్పదని అంబేద్కర్ సంకల్పించినట్లు చెప్పారు. శాంతి, దయ, కరుణ హింసను వదిలి ఆహింస మార్గాన్ని ఎంచుకోవాలని చెప్పిన బౌద్ధమాతాన్ని అంబేద్కర్ స్వీకరించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు కనుకం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, దెబ్బేట రవి, మూసపురి నరేష్, గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పర్వతారోహకులను అభినందించిన కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



పర్వతారోహకులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశం మందిరంలో హిమాచల్ ప్రదేశ్ మనాలి లోని 14600 ఫీట్స్ (4250 మీటర్స్) ఎత్తు కలిగిన మౌంట్ పథల్స్ పర్వతాలను అధిరోనహించిన జయశంకర్ భూపాలలపల్లి జిల్లాకు చెందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులను అభినందించారు. జిల్లాకి చెందిన కే. విశాల్, ఎం. లక్కీ, పి.సీతారం చారి అనే ముగ్గురు విద్యార్థులు ఎస్ ఫర్ లైఫ్ సే నో టు డ్రగ్స్ అనే థీమ్‌తో పర్వతాన్ని అధిరోహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు, యువత ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు, యువత ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జైపాల్ నాయక్ ఖేలో ఇండియా సెంటర్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

*చిట్యాల, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యం కారణాలవల్ల మృతిచెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బుర్ర మహేష్, చిలుకల కుమార్‌లు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వేరువేరుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు గూట్లో తిరుపతి, జిల్లా మండల నాయకులు ముఖిరాల మధు వంశీకృష్ణ, పులి తిరుపతి రెడ్డి, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజ కొమురయ్య, గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, లక్ష్మణ్, చిలుముల రాజమౌళి, గంగాధరి రవీందర్, మార్కండేయ, మల్లేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్

అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,అక్టోబర్14,(ప్రభాతవార్త): ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. రెవెన్యూశాఖకు సంబందించి 22, పంచాయతీరాజ్ 3, ఎస్సి వెల్ఫేర్ 3, మున్సిపల్ 2, సివిల్ సప్లై 2,



వైద్యఆరోగ్యశాఖ 2, బ్యాంకింగ్ 2 మొత్తం 46ధరఖాస్తులు రాగా వాటి పరిష్కార నిమిత్తం ఆయాశాఖల అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, డిసిఓ వెంకటేశ్వర్లు, ఎన్‌పిడిసిఎల్ ఎస్.ఈ నరేష్, మధుసూదన్‌రాజు, జెడ్పిసీఈవో నర్మద, నర్సింహస్వామి, డిహెచ్ఓ మరియన్న, డిఎవో విజయనిర్మల, మూర్తి, వరలక్ష్మి, కృష్ణవేణి, ప్రేమ్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, సంబందిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## అక్రమ ఇసుక మాఫియాను అరికట్టాలి

-కలెక్టర్‌కు పిర్యాదు చేసిన మట్టూరి నాగేశ్వర్‌రావు

మహబూబాబాద్,అక్టోబర్14,(ప్రభాతవార్త): జిల్లాలోని చిన్నగూడూరు మండలం ఆకేరువాగు, నర్సింహులపేట మండలం జయపురం గ్రామాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొని అక్రమ ఇసుక మాఫియాను అరికట్టాలని మట్టూరి నాగేశ్వర్‌రావు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు సంబందిత పిర్యాదును అందజేశారు. ఆ పిర్యాదు ప్రకారం ఆకేరు వాగు నుండి 277ట్రాక్టర్లు నిత్యం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాయని ఆరోపించారు. అక్రమ ఇసుకను అడ్డుకోకుండా ఆయా మండలాల సంబందిత రెవెన్యూ అధికారులకు నెలనెలా 6వేల రూపాయల మామూళ్లు ఇస్తూ ఒక్కో పోలీస్ స్టేషన్‌కు చొప్పున గొర్రెపోతులను ఇస్తున్నారని తెలిపారు. నెలనెలా అన్ని ప్రభుత్వ శాఖలకు మాముళ్లు అందజేస్తూ కోట్లు సంపాదిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఖజానాకు గండికోడుతున్న అక్రమార్కులపై తక్షణమే స్పందించి అక్రమ ఇసుకదారులను అదుపులోకి తీసుకొని సంబందిత ట్రాక్టర్‌లను సీజ్‌చేసి, లైసెన్స్‌లను రద్దుచేసి అక్రమ ఇసుకమాఫియాను అరికట్టాలని కోరారు. కలెక్టర్ ఈ పిర్యాదును సంబందిత జిల్లా ఎస్పికి పంపించారు.

## ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సాయికుమార్

కురవి,అక్టోబర్14,(ప్రభాతవార్త):



మండలంలోని రామ చంద్రాపురం గ్రామానికి చెందిన మరిపెల్లి ఎల్లయ్య-లచ్చమ్మల కుమారుడు సాయికుమార్ తొలి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ఇటీవల డిఎస్సిలో జిల్లా 6వ ర్యాంక్ సాధించగా ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పిడి ఉద్యోగాన్ని సాదించారు. కుమారుడు ప్రభుత్వ కొలువు సంపాదించడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవదుల్లేకుండా పోయింది. సాయికుమార్‌ను గ్రామస్థులు, గురువులు అభినందించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

-యుఎస్ఎఫ్ఐ సహాయ క్యాదర్శి వీరబాబు

మరిపెడ,అక్టోబర్14,(ప్రభాతవార్త):



దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి వీరబాబు డిమాండ్ చేశారు. డిగ్రీ, పిజి కళాశాల యాజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్‌కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ, పిజి కళాశాలల యాజమాన్యాలు స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్‌లపై ఆధారపడి కళాశాలలను నడుపుతున్నారని సేవా దృక్పథంతో పనిచేస్తున్నారు తప్పా కార్పోరేట్ కళాశాలల మాదిరిగా అధిక ఫీజులు వసూలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే అనేక మంది ఉపాధ్యాయులు ఉపాది కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని లేనియెడల విద్యార్థి సంఘాల నాయకులతో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుజిత్, సురేష్, ప్రణయ్, స్వప్న, లహరి, ప్రియాంక, ఉమ, సంధ్య, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## ఆశయానికి అంగవైకల్యం అడ్డుకాదని నిరూపించిన ప్రొఫెసర్

-సాయిబాబా మరణం విప్లవోద్యమాలకు తీరని లోటు

-భగత్‌సింగ్ స్టడీసర్కిల్ అధ్యక్షుడు కల్లెం వీరారెడ్డి

మహబూబాబాద్,అక్టోబర్14,(ప్రభాతవార్త):



మనిషి తలుచుకుంటే సాదించలేనిదంటూ ఏది లేదని తాను ఎంచుకున్న ఆశయానికి అంగవైకల్యం అడ్డుకాదని ప్రొఫెసర్ సాయిబాబా నిరూపించాడని భగత్‌సింగ్ స్టడీసర్కిల్ అధ్యక్షుడు కల్లెం వీరారెడ్డి అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా అనారోగ్యంతో మరణించడంతో సోమవారం ఆయన చిత్రపటానికి స్థానిక ముత్యాలమ్మ ఆలయం సమీపంలో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే సమాజసేవపై మక్కువతో తన మేధాసంపత్తితో అందరిని ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమాలను ముందుండి నడిపారన్నారు. ఢిల్లీ యూనివర్సిటిలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా విధులు నిర్వహించారు. అనివార్య కారణాల వల్ల 2014లో అక్రమ అరెస్ట్ చేసి పది సంవత్సరాల పాటు నాగపూర్‌లోని అండాజైల్లో నిర్భందించి చిత్రహింసలకు గురిచేశారన్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం తల్లి చనిపోతే శిక్షపడిన వారికి కూడా పోలీస్ ఎస్కార్ట్‌తో తల్లిని చివరి చూపు చూపించాలని రాజ్యాంగంలో ఉన్నప్పటికీ తన తల్లి కర్మకాండలకు పంపకపోవడం చాలా దురదృష్టకరం అని తీవ్రంగా విమర్శించారు. సాయిబాబాపై ఎలాంటి నేరం రుజువు కాకున్నా అతన్ని నిర్భందించి రాజ్యాంగాన్ని కూనిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మార్చిలో ముంబై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో బయటకు వచ్చి తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారని అతని మరణం విప్లవోద్యమాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సూర్నపు సోమయ్య, సోమ గోవర్దన్, గుంజె హన్మంతు, దుడ్డెల రామ్మూర్తి, ఉపేందర్‌రెడ్డి, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ లైన్‌మెన్‌గా పాషా

మరిపెడ,అక్టోబర్14,(ప్రభాతవార్త): మరిపెడ సబ్‌స్టేషన్ లైన్‌మెన్‌గా పాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొర్రూరు సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పాషా బదిలీపై మరిపెడ సబ్‌స్టేషన్‌కు వచ్చారు. ఈ మేరకు ఏఈవో పావనికి ఆర్డర్ కాపిని అందజేశారు. ఆయన వెంట ఏడిఈ లోకనాథ్‌రెడ్డి, ఐఎన్‌టియుసి డివిజన్ కార్యదర్శి వీరసోములు, స్వామి,రెడ్డి, సికిందర్, సైదులు, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.



## బయ్యారంలో గుప్పుమంటున్న గుడుంబా

-నల్లబెల్లం తరలిస్తున్న అక్రమార్కులు

-యువతను కబలిస్తున్న గుడుంబా రక్కసి

బయ్యారం,అక్టోబర్14,(ప్రభాతవార్త):



బయ్యారం మండలంలోని గ్రామాల్లో మంచినీరు కూడా దొరకని చోట సారాయి ఎరులై పారుతుంది. అక్రమార్కులు ఇతర రాష్ట్రాల నుండి నల్లబెల్లం, పటికను జిల్లాకేంద్రానికి తరలించి అక్కడ నుండి బయ్యారం మండలానికి జోరుగా సరఫరా చేస్తున్నారు. యువత సైతం చెడువ్యసనాలకు బానిసై కుటుంబ తగాదాలతో తమ నిండు జీవితాలను చిద్రం చేసుకుంటున్నారు. గుడుంబాకు బానిసై ఆ మత్తులో తాము ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిలో హత్యలు జరిగిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. నల్లబెల్లం, పటికను రాత్రికి రాత్రే తరలించి చీకటి వ్యాపారానికి తెరలేపుతున్నారు. ఇటీవల జరిగిన దసరా పర్వదినం వేళ అక్రమార్కులు బెల్లం రవాణా చేస్తూ మూడు పువ్వులు, ఆరు కాయలుగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మండల శివారు ప్రాంతానికి డిసిఎం, టాటాఎస్‌లలో టన్నుల్లో బెల్లం దిగుమతి అవుతుందని అక్కడి నుండి నిమిషాల వ్యవదిలోనే గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. శివారు ప్రాంతాలైన అడవులు, గుట్టల్లో, చెట్లపొదల్లో దంపు చేస్తున్నారు. గ్రామాల్లో గుడుంబా కాసేవారిని మహిళలు కలిసి గుడుంబా తయారు చేయవద్దని అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని విన్నవించినా ఎవరికి ఏం జరిగితే మాకేంటి మా వ్యాపారం మాకు ముఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇంతా జరుగుతున్నా పోలీస్, ఎక్సైజ్‌శాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం వెనుక మతలాబు ఎంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా గుడుంబా తయారీదారులపై ఉక్కుపాదం మోపి గుడుంబా తయారికి అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## ప్రొ॥ సాయిబాబా మరణం బాధాకరం

-దేశం విప్లవ మేధావిని కోల్పోయింది

-గుగులోతు కిషన్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్14,(ప్రభాతవార్త):



ప్రొఫెసర్ సాయిబాబా మరణం చాలా బాధాకరం అని భారతదేశం గొప్ప విప్లవ మేధావిని కోల్పోయిందని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం స్థానిక కోర్టు సెంటర్‌లో ఆయన చిత్రపటానికి ఆయా సంఘాల నాయకులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్, టిపిసిసి సభ్యులు దస్రునాయక్‌లతో కలసి ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా చిన్నతనం నుండే మార్క్సిజం ప్రభావానికి లోనై ఆదివాసి హక్కుల పరిరక్షణ క్రమంలో అంతర్జాతీయ ప్రచారానికి నాంది పలికిన మహనీయుడని కొనియాడారు. తాను వైకల్యంతోనే వ్యవస్థలో జరిగే అక్రమాలు, వివక్షపై నిర్భందాలపై పోరాటాలు చేశాడన్నారు. కమ్యూనిస్టు పార్టీల్లో ఆది నుండి అగ్రవర్ణ నాయకత్వమే ఎందుకు కొనసాగుతుందన్న విమర్శకు వందలాది సంవత్సరాలుగా తీవ్ర వివక్షకు బలవుతూ వచ్చిన దళిత ప్రజల చారిత్రక పరిమితి కూడా ఒక కారణమని ఆ పరిస్థితిలో ఈ రోజు మార్పు వస్తుందని, ఇంకా రావాలని చివరి శ్వాస వరకు ఉద్యమ గానాన్ని, సాహిత్య అధ్యయనాన్ని వదలని యోధుడు సాయిబాబా అన్నారు. కేవలం సాయిబాబా మెదడుతోనే ఫాసిస్టు రాజ్యం బయటపడిందని, అలాంటి సాయిబాబా ఎంత గొప్పవాడో అర్థంచేసుకోవచ్చన్నారు. గత ఎనిమిదేళ్లకు పైగా రాజ్యనిర్బందానికి గురై కారాగారంలో కఠిన శిక్షణు అనుభవిస్తూ మార్చినెలలో విడుదలై తీవ్ర అనారోగ్యంతో పరమపదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు కుర మహేష్, అడ్వకేట్ ఆనంద్, మోహన్, అశోక్, మన్నెమ్మ, వెంకన్న, మంగిలాల్, భాస్కర్, హచ్చ్య,అశోక్, కిరణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*



100రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10నెలలు కావస్తున్నా ఇచ్చిన ఆరుగ్యారంటి పథకాలను అమలు చేయకపోవడం విచారకరమని, వెంటనే అమలు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తు జిల్లా కమిటి ఆద్వర్యంలో ఈనెల15న జిల్లా కేంద్రంలో చేపట్టె ప్రదర్శనలను జయప్రదం చేయాలని కోరుతు సోమవారం మండల పరిధి చిన్న,పెద్దకిష్టాపురం, గోపాలపురం, తదితర గ్రామాల్లో విసృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు రైతుభరోసా కింద రైతుకు, కైలురైతుకు 15వేలు, ఇంధజరమ్మ ఇండ్లు నిర్మాణం, తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపుకార్డులు, ఇంటిస్థలం, కేసులు ఎత్తివేత, పించన్లు మంజూరు చేస్తామని చేయలేదన్నారు. రైతురుణమాఫి అంటు అరకొరమాఫి చేసి చేతులు దులుపుకున్నారని, ఇంకా రుణమాఫి కాక ఎందరో రైతన్నలు రోడ్డున పడ్డారని ఆవేధన వ్యక్తం చేశారు. సీతరామప్రాజెక్టు కాలువ నీటిని గార్ల డోర్నకల్ మండలాలకు అందించకుండా కాలువల నిర్మాణం చేపట్టడం సరికాదని, రాంపురం సమీపంలోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం అటుకెక్కిందని, మరెన్నో మండల సమస్యలపై జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ప్రదర్శనలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం. వీరభద్రం, పివైఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్, వాంకుడోతు సక్రు, సర్వయ్య, భద్రాద్రి మంగయ్య, మనోహర్, మంగిలాల్, తదితరులున్నారు.

## ప్రభుత్వడిగ్రీ కళాశాల జ్ఞానంతో ఉద్యోగం సాధించడం అభినందనీయం

*గార్ల, అక్టోబర్14 ప్రభాతవార్త:*



గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య నభ్యసించిన విజ్ఞానంతో డిఎస్సి ఎస్‌జిటిలో ఉద్యోగం సాధించడం అభినందనీయమని గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు అన్నారు. మండల పరిధి తిర్లాపురం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన అనుముల హరిత వివాహం చేసుకున్నాక కూలీనాలీ చేస్తు, పిల్లలు పోషించుకుంటు మరోవైపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023లో బిఏ పూర్తి చేసి కళాశాలలో టాపర్‌గా నిలిచిందని తెలిపారు. డిగ్రీకి ముందు టిటిసి పూర్తి చేసి ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్షలో అర్హత సాధించి గత రెండుమార్లు డిఎస్సిలో అర్హత సాధించకపోవడం ఒకవైపు నిరుత్సాహం అపనమ్మకంతో కొట్టుమిట్టాడుతున్న సందర్బంలో డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఆరెం నరసమ్మ హరిత కుటుంబ పరిస్థితిని పూర్తిగా తెలుసుకొని అపనమ్మక స్థితి నుండి నమ్మక స్థితిలోకి మానసికంగా ప్రోత్సహించినట్లు, డిఎస్సి కోచింగ్‌కు ఆర్థిక సహాయం కోసం దాత ఉన్నా సమయం లేకపోవడం అంతా దేవుడిపై భారం వేసి ఎటువంటి కోచింగ్ లేకుండా పట్టుదలతో 2024 డిఎస్సిలో అర్హత సాధించి ఉద్యోగం పొందినట్లు సమాచారం. కృషి, పట్టుదల అనే రెండు ఆయుధాలు ఉంటే ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు అడ్డురావని, మనిషి సాధించలేనిదంటు ఏది ఉండదని ఆయన సూచించారు. ప్రభుత్వ, ఇంటర్, డిగ్రీ కళాశాలలో చదువుకుంటు ఎక్కువ మంది ఉద్యోగాలలో అర్హత సాధిస్తున్నారని, అందుకే ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే మీ పిల్లలను చదివించి ఉన్నత భవిష్యత్ సాధించడానికి ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు హరిత పట్టుదలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించి ఉద్యోగం సాధించిన హరితను ప్రిన్సిపాల్, అద్యాపకులు, గతప్రిన్సిపాల్ నరసమ్మ హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఉద్యోగం సాధించడానికి సహకరించి, వెన్నంటి ప్రోత్సహించిన ప్రిన్సిపాల్, అద్యాపకులకు హరిత కృతజ్ఞతలు తెలిపారు. కృషి ఉంటే మునుషులు ఋషులవుతారు... మహాపురుషులవుతారని నానుడిని నిజం చేసిందని చెప్పుకోవచ్చని నిదర్శనంగా హరిత నిలిచింది.

## కంఠమహేశ్వర బోనాల పండుగకు హాజరైన మోకుదెబ్బ రమేష్‌గౌడ్

*నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



మండలంలోని శనిగరం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకంఠమహేశ్వరస్వామి బోనాల పండుగకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ సోమవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గీత కార్మికులు తెల్లని దోతి, తెల్లని బనియన్, తువ్వాల ధరించి కొత్త బిందెలో పరిశుభ్రమైన నీరు పోసి తలపై ఎత్తుకొని, మహిళలు, పసుపు చీర ధరించి ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో శ్రీకంఠమహేశ్వర ఆలయానికి పెద్ద ఎత్తున తరలిరావడం జరిగింది. ఆలయంలో శ్రీకంఠమహేశ్వర-సూరమాంబ, రేణుక ఎల్లమ్మ, జమదగ్ని, వనం మైసమ్మలకు భక్తులు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం గీత కార్మికులు కుటుంబ సభ్యులు బంధువులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ బూర కృష్ణగౌడ్, కమిటీ సభ్యులు చిర్ర రమేష్‌గౌడ్, పొన్నం రవిగౌడ్, కక్కెర్ల శ్రీధర్‌గౌడ్, కొలగాని జంపయ్యగౌడ్, ఊట్కూరి శ్రీనివాస్‌గౌడ్, అనంతుల సాంబయ్యగౌడ్, గండు చంద్రమోహన్‌గౌడ్, బూర రాజగౌడ్, అనంతుల వెంకటేశ్వర్లుగౌడ్, పెరుమాండ్ల శ్రీరాంగౌడ్, మాజీ సర్పంచ్ ఊట్కూరి లక్ష్మి- అశోక్‌గౌడ్, పెరుమాండ్ల సదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన ఉపాధ్యాయుల పోస్టింగ్‌కు కౌన్సిలింగ్

*జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో డీఎస్సీ-2024ద్వారా నియామకం అయిన నూతన ఉపాధ్యాయులకు నేడు 15న (మంగళవారం) ఉదయం 9.30గంటల నుంచి పోస్టింగ్ (పాఠశాలల కేటాయింపు) కోసం కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కె.రాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఎల్‌బీ స్టేడియంలో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు మంగళవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్‌హాల్‌కి ఒరిజినల్ నియామక పత్రం తీసుకుని హాజరు కావాలని, వీరికి మెరిట్ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలకు పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్కూల్ అసిస్టెంట్, పండిట్, వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ ఉదయం 9.30గంటల వరకుహాజరు కావాలని అలాగే ఎస్‌జీటీలు మధ్యాహ్నం 12గంటల వరకు హాజరు కావాలని తెలిపారు. కౌన్సిలింగ్‌కి హాజరు కానీ వారికి మిగిలిపోయిన ఖాళీలలో పోస్టింగ్‌ఉత్తర్వులు ఇవ్వబడుతాయని తెలిపారు. ఖాళీల వివరాలు మెరిట్ వివరాలు అన్నీ కూడా జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాల అధ్యాపకునికి ఘనంగా నివాళి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 14 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని వాణిజ్య శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా.కావలి సురేష్ ఆదివారం ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలిసిందే. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి డా.సురేష్ చిత్రపటనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ డా.సురేష్ క్రమశిక్షణ గల అధ్యాపకుడని ఉదయం 9గంటల వరకు కళాశాలకు చేరుకునేవాడిని, తరగతుల నిర్వహణ విషయంలో ఎలాంటి రాజీపడే వ్యక్తి కాదని, సురేష్‌లేని లోటు ఎవరూ పూడ్చలేరని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు రెండునిముషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.



# తొర్రూరు వార్త

## ఉపాధ్యాయునిగా ఎంపికైన రవికుమార్‌కు సన్మానం

*నెల్లికుదురు,అక్టోబర్ 14, ప్రభాతవార్త*



ఇటీవల వెలువడిన డిఎస్సీ ఫలితాల్లో తెలుగు పండిట్‌గా ఎంపికైన మండలంలోని నైనాల గ్రామానికి చెందిన బొడ్డు రవికుమార్‌ను సోమవారం జాతీయ మాలమహానాడు గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెఎంఎం నాయకులు మయ్య వీరయ్య,బొడ్డు నాగయ్య, మయ్య సాయిలు,సిలువేరు శ్రీనివాస్, సహదేవుడు, పూర్ణచందర్, సురేష్,నవనీత్,మయ్య నాగరాజు,ప్రశాంత్,రాజ్ కుమార్,పిర్నాక ఉమా,మమతతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

*నర్సింహులపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎర్ర పూర్ణచందర్,కొండం సంజీవ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... నల్లగొండ నియోజకవర్గం ఉపాధ్యాయ శాశన మండలి పిఆర్‌టియు టిఎస్ అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం బాద్యులు వెంటకయ్య,వెంకట్‌రెడ్డి,వీరేందర్,మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధురాలు ఆత్మహత్య

*నల్లబెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

అనారోగ్యంతో మనస్థాపం చెంది ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బోల్లోనిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన మియాపురం సుగుణ(72) అనే వృద్ధురాలు గత కొంత కాలంగా మెదడులో రక్తం గడ్డకట్టడంతో పాటు బీపీ, షుగర్, పక్షవాతం, బోదకాలు వంటి వ్యాదితో తరుచు బాదపడుతుండేది. ఈ నేపథ్యంలో తనకున్న నలుగురు కుమారులు తరుచు వైద్యం చేయించేవారు. ఇదిలా ఉండగా ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో నుండి బయటకు వెళ్లిన ఈ వృద్ధురాలిని విషయం తెలుసుకున్న కుమారులు చుట్టుపక్కల వెతకడంతో పాటు బంధువుల ఇండ్లలో వాకాబు చేశారు. అయిన ఆచూకి తెలియకపోవడంతో గ్రామ సమీపంలోని ఊరకుంట చెరువుకట్టమీద ఈ వృద్ధురాలి చెప్పులు చేతికర్ర కనిపించడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ఇది గమణించిన కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని సుమారు 9గంటల పాటు చెరువులో వెతకగా వృద్ధురాలు శవంగా కనిపించింది. ఆ శవాన్ని వెలికి తీశారు. మృతురాలి కుమారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ సిఐ సాయిరమణ పేర్కొన్నారు.

## యువత చేయూత

*తరిగొప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :*

అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన గొలుసుల రాములు ఆక్సిడెంట్‌లో ఇటీవల చనిపోయాడు. విషయాన్ని తెలుసుకున్న నూతనంగా ఏర్పాటైన నవ యువత యూత్ అక్కరాజుపల్లి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మిండ్లపురం కర్ణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డి విజయ్, యూత్‌సభ్యులు బొమ్మెన సంపత్, ఉదయ్, ప్రవీణ్, చరణ్, హరీష్ పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలు పట్టేదెవరికి

**-కమీషనర్‌కు పలు సంఘాల**

**ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత**

*నర్సంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



నగర పాలక సంస్థ నర్సంపేట పట్టణంలో ఎటుచూసినా సమస్యలు పేరుకుపోయాయని సమస్యలన్నింటిని పట్టించుకునేదెవరని పట్టణానికి చెందిన పలు సంఘాల బాధ్యులు విమర్శిస్తున్నారు. సోమవారం పట్టణంలోని వినియోగదారుల మండలి, కస్తూర్బా మహిళా మండలి మహిళా సమన్వయ సమితి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో పలువురు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణం ఏ విధి చూసినా దుర్గంధమయం, చెత్తకుప్పలు, ధ్వంసమైన రోడ్లు దర్శనమిస్తున్నాయన్నారు. నీటి సౌకర్యం లేక పారిశుద్ధ్య పనుల అస్తవ్యస్థంతో ఎక్కడికక్కడ మురుగు నీటి నిల్వలు ఉండటంతో, దోమలు, ఈగలు చేరి మనుషుల ప్రాణాలను హరిస్తున్నాయన్నారు. వీది దీపాలతో పాటు సైడు కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మాదన్నపేట రోడ్డులో రోడ్డు సౌకర్యం లేక వర్షం వస్తే రోడ్డంతా జలమయంగా ఉంటుందని, స్మశానవాటికలో చెట్లు, ముళ్లపొదలు, నిండుకోవడంతో శవాలను దహనం చేసి, పిండాలను పెట్టే పరిస్థితి కానరావడం లేదన్నారు. నగర పాలక సంస్థకు ఆస్థిపన్ను, నీటిపన్ను, వృత్తిపన్ను, వ్యాపార పన్నుల ద్వారా ఆదాయం చేకూరుస్తున్న పౌరులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పాలకవర్గం పూర్తిగా విఫలమైందన్నారు. వివిధ వార్డులు, మార్కెట్లు, కూరగాయల, చేపల మార్కెట్లు, ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు, స్మశానవాటికలు, అన్ని అపరిశుభ్రంగా తయారై పట్టణమంతా దుర్గందంగా తయారైందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన పాలకుల పనితీరు సరిగ్గా లేదని అన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన, మెరుగైన, సమర్ధవంతమైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి కార్యదర్శి టి.యుగేందర్, పెరుక కరుణ, గోక రామ స్వామి, సారంగపాణి, కస్తూరిబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రం అరుణ తదితరులు పాల్గొన్నారు.



**-ఎటుచూసినా దుర్గందమే: యుగేందర్**

పట్టణంలో ఎటు చూసిన దుర్గందమే వెదజల్లుతుందని వినియోగదారుల మండలి బాధ్యులు తేరాల యుగేందర్ అన్నారు. నగరంలో అస్తవ్యస్థ పారిశుద్ధ్యం వలన దోమల బెడద, విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మృతిచెందిన వారిని స్మశానవాటికలో కర్మకొండ నిర్వహించుటకు వీలులేని పరిస్థితి ఉందన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏ వార్డులో చూసినా సమస్యలు దర్శనమిస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, యుద్ధ ప్రాతిపాదికన పనులు చేపట్టి పట్టణ ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోరారు.

## నగదు అపహరించిన గుర్తుతెలియని దుండగులు

*దేవరుప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :*

డబ్బులు కిందపడిపోయాయని గుర్తుతెలియని దుండగులు మాయమాటలు చెప్పి బండిలోని డబ్బులు కాజేసిన సంఘటన దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామ పొలిపేరల్లోని దుర్గమ్మ గుడి వద్ద జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు... దేవరుప్పుల మండలం రాంబోజీగూడెం గ్రామానికి చెందిన పెండ్లి మల్లయ్య సోమవారం సింగరాజుపల్లి గ్రామంలోనీ ఏపీజీవీబీ బ్యాంక్‌కు వెళ్లి అతని అకౌంట్‌లో ఉన్న రూ.40వేల నగదు తీసుకొని తిరిగి రాంబోజీగూడెం గ్రామానికి అతడి టీవీఎస్ ఎక్సెల్ బైక్‌పై వెళ్లుతుండగా మల్లయ్యను వెంబడించిన గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు సీతారాంపురం గ్రామం దాటాక దుర్గమ్మ గుడివద్దకు చేరుకొని మల్లయ్య బండిని నిలిపివేసి మీ డబ్బులు కిందపడిపోయాయని చూసుకోమని చెప్పగా బాదితుడు మల్లయ్య బండిని ఆపి కిందపడిన డబ్బులు తీసుకుంటున్న సమయంలో అతడి బండి కవరులో పెట్టిన డబ్బులు పట్టుకుని ఉడాయించారు. ఈసంఘటనపై మల్లయ్య పోలీసులకు పిర్యాదుచేయగా సంఘటన స్థలానికి సీఐ మహేందర్‌రెడ్డి ఎస్ఐ సృజన్‌కుమార్‌తో కలిసి చేరుకుని సంఘటనపై విచారణ చేపట్టారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ దృష్టి మరల్చి ఈవిధంగా దొంగతనాలకు పాల్పడుతున్నారు కావున అపరచిత వ్యక్తులు ఏదిచెప్పినా వెంటనే దానికి ప్రతిస్పదించకుండా ఆలోచించి చేయాల్సిందిగా మండల ప్రజలకు సీఐ సూచించారు. అనంతరం కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు.



## జలగం సేవలు మరువలేనివి

**-జలగం వెంగళరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృత సేవలు**

*చర్ల ప్రభాతవార్త:*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు తెలిపారు. సోమవారం చర్ల మండల పర్యటనకు వచ్చిన స్థానిక శైలజ విహార్‌లో హైకోర్టు అడ్వకేట్ సి.వి.సతీష్ అధ్యక్షుడు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుర్నపల్లి గ్రామంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో సబ్సిడీపై విద్యుత్ విద్య విద్యుత్ మోటార్లను అందించారు. భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం చర్ల మండలాల్లో గత సంవత్సరం 400 మోటార్లు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఈ సేవలను మరింత విస్తృత పరుస్తామన్నారు. మండలంలోని పుంజుపల్లి, వద్దిపేట, తిప్పాపురం, పూసుగుప్ప తదితర గ్రామాల్లో 1000 మోటార్లను అందిచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ట్రస్టు ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్ వృత్తి విద్య కోర్సులు చదివే విద్యను అందించినట్లు ఆయన తెలిపారు. జిఎన్ఎం బీఎస్సీ నర్సింగ్ చేసే నిరుపేద ఆదివాసీ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతం అంటే ఎంతో ఇష్టమని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇక్కడ రైతుల ప్రయోజనాల కోసం తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మరో రెండు వేలపాటు ప్రస్తుత ధర అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, శ్రీనివాసరాజు, మాతా భద్రం, తడికల లాలయ్య, చింతూరు వెంకటరావు, కిషోర్, పండు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ప్రభుత్వ కొలువు సాధించిన మహిళలకు సన్మానం

*గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త*



మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన తవ్వల మేఘన, ఎడెల్లి విజయకుమారిలు తాజాగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల ఆ గ్రామానికి చెందిన మాల సామాజిక వర్గ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఎడెల్లి విజయకుమారి ఇటీవల జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సంపాదించగా తవ్వల మేఘన వ్యవసాయశాఖలో అధికారిగా కొలువులో చేరారు. ఈమేరకు ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాల సామాజికవర్గ పెద్దలు ఈ ఇద్దరు మహిళలను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. నిరుపేద కుటుంబాల నుండి పట్టుదలతో చదివి పోటీ పరీక్షల్లో ప్రతిభ సాధించడం ద్వారా ఉద్యోగాలు సంపాదించడం అభినందీయమన్నారు. లక్ష్మీనారాయణ, ఓస రాము, యాదగిరి, వీరయ్య, జయపాల్, భిక్షపతి, కిరణ్, మధు, కృష్ణ, సమ్మక్క, గుగ్గిళ్ల ఎల్లయ్య, రాజులపాటి యాకయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

*గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కోల శ్రీధర్ ఆపార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరినట్లు బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముత్యం సుధాకర్, మాజీ సర్పంచ్ తులసీరాం తెలిపారు. ఈమేరకు సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో శ్రీధర్‌కు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## నిప్పుల మీద భవాని భక్తుల నడక

**రెండోరోజు కొనసాగిన నిమజ్జనవేడుక**

*గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

దసరా పండుగ నేపథ్యంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన దుర్గామాత విగ్రహాల నిమజ్జన వేడుక మండలంలో రెండవరోజు కూడా కొనసాగింది. మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు గ్రామాల్లో ఆదివారం రాత్రే నిమజ్జన వేడుకలు జరగగా గూడూరులోని సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని అదేవిధంగా పట్టణంలోని నర్సంపేట రోడ్డుపై పోలీస్‌స్టేషన్ క్రాస్‌రోడ్డు ఎదురుగా మండపంపై ప్రతిష్టించిన విగ్రహాన్ని సోమవారం రాత్రి పట్టణంలో ఘనంగా ఊరేగించి పాకాలవాగులో నిమజ్జనం చేసారు. నర్సంపేట రోడ్డుపై నిర్వహించిన ఉత్సవాల వద్ద నిప్పుల గుండం ఏర్పాటు చేయగా భవానీ దీక్షా స్వాములు, మహిళా భక్తులు నిప్పులపై నడచి అమ్మవారిపై తమకున్న భక్తిని చాటుకున్నారు. ఈ నిమజ్జన వేడుకల్లో భవానీ దీక్షా స్వాములతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.



## ప్రజలు అందించిన దరఖాస్తుల

# పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమస్యల వినతులు స్వీకరించారు. సమస్య పరిష్కారానికి ప్రజలు అందజేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ మాట్లాడుతూ...ప్రజావాణిలో ప్రజలు అందించిన సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారుల కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 36 వివిధ రకాల దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ అందచేసిన దరఖాస్తులు కొన్ని భూపాలపల్లి మండలం, జంగేడు గ్రామానికి చెందిన పైడిపాల సుధాకర్ తండ్రి రాజీరు తాను దివ్యాన్గుడనని మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టరన మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయాలని సంక్షేమ అధికారి చిన్నయ్యనే అదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ అధికారి చిన్నయ్య సుధాకర్‌కు మూడు చక్రాల సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ జిల్లా కలెక్టరన గారు తక్షణమే స్పందించి మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయడం వల్ల ధన్యవాదాలు తెలిపారు. ఎటు వెళ్ళాలన్నా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తన పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టరన గరు వెంటనే మూడు చక్రాల సైకిల్ మంజురు చేసారని ఎటైనా వెళ్ళేందుకు ఇబ్బంది తీరిందని సంతోషం వ్యక్తం చేశారు. జూకల్ల గ్రామం, చిట్యాల మండలానికి చెందిన కంది మాధవరెడ్డి జూకల్ల గ్రామ శివారు సర్వేనంబర్ 55లో ఎస్ఆర్ఎస్పి కెనాల్ నీటి కుంట భూమి 5.20 ఎకరాలు ఉందని, అట్టి నీటి కుంట నుండి అక్రమంగా వేసిన పైపులైన్ ద్వారా నీటిని సొంత అవసరాలకు వినియోగిస్తున్నారని, దీని వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉందని పేర్కొంటు అట్టి క్వారీ భూమి ఎస్ఆర్ఎస్పికి చెందినది మోటర్లు తొలగించి అట్టి భూమికి సూచికలు బోర్డ్ ఏర్పాటు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఇరిగేషన్ ఈఈకి ఎండార్స్మెంట్ చేశారు. చిట్యాల మండలం, గోపాలపూర్ గ్రామానికి చెందిన శ్రీరామోజు శ్రీనాథ్ మాచినిపర్తి గ్రామ శివారులో, వెంకటేశ్వర్లు పల్లెలో 315 సర్వే నంబర్లులో భూమి కలదని, వర్షాకాలంలో ఎగువ నుండి వచ్చే వరద నీరు వెళ్లకుండా చేయడ వల్ల తన 3 ఎకరాల భూమిలో పంట నష్టం జరుగుతున్నదని విచారణ చేపట్టి నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం, మోరీలను పూడ్చడం జరిగిందని సమస్య పరిశీలించాలని చేసిన దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్మెంట్ చేశారు. భూపాలపల్లి మండలానికి చెందిన ఎం రాజు, ఎం పూర్ణ చందర్‌లు అక్షర ఫెసిలిటీస్ అండ్ మేనేజ్మెంట్ కాంట్రాక్టర్ కలెక్టర్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సెక్యూరిటి గార్డ్స్ ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించి లక్ష రూపాయలు తీసుకున్నారని, 5 నెలలు పనిచేయించుకొని జీతాలు ఇవ్వకుండా నాకు కాంట్రాక్టు రాలేదని ఆఫీస్ నుండి వెల్లగొట్టారని తాము చెల్లించిన డబ్బులు మరియు జీతాలు ఇప్పించాలని చేసిన దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు కొరకు జిల్లా విద్యాశాఖాధికారికి ఎండార్స్మెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్‌లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ మేకర్స్ ఉత్సహంగా పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసులు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి(3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదిలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్‌డ్రైవ్ ద్వారా, 10ఎక్స్8 సైజ్ ఫోటోలను పోలీస్ పీఆర్ఓకు అందజేయాలన్నారు. పోటీలకు నిమినేషన్లు పంపించే ఔత్సహికులు...

**-మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు,**

**-అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన**

**-ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను,**

**-సైబర్ నేరాలు ఈవ్టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల సేవనం వాటి అనర్థాలు**

లాంటి అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు,



షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 20వ తారీఖు లోపు జిల్లా పోలీసు కార్యాలయంలోని పీఆర్ఓ ఆఫీస్ నందు ఇవ్వాల్సి వుంటుందని, జిల్లా స్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన ఫోటోలను షార్ట్ ఫిల్మ్‌లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని,మరిన్ని వివరాల కోసం 87126 58164 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

# అద్దె కోసం తాళాలు వేసేందుకు సిద్ధం

గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని మర్రిమిట్ట శివారులో మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయం నిర్వహిస్తున్న భవన సముదాయానికి ప్రభుత్వం నుండి అద్దె చెల్లింపులు జరగడంలేదని ఆరోపిస్తూ ఆ భవనసముదాయ యజమాని గదులకు తాళాలు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు గురుకుల విద్యాలయాలు నిర్వహిస్తున్న ప్రైవేటు భవనాలకు నెలవారీ అద్దె చెల్లింపులు నెలల తరబడిగా చెల్లించనందున భవన సముదాయాలకు తాళాలు వేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాలయ ప్రైవేటు భవన యాజమాన్య సంఘం నిర్ణయించిన నేపథ్యంలో ఎంజెపి గురుకులం నిర్వహిస్తున్న తమ స్వంత భవన సముదాయానికి కూడా తాళాలు వేయనున్నట్లు భవన యజమాని మోత్కూరి నితిన్ తెలిపారు. తమకు పది నెలల అద్దె రావాల్సి ఉందని తెలిపారు. అద్దె చెల్లింపు తర్వాత తిరిగి తాళాలు తీస్తామని ఈ విషయంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమకు సహకరించాలని నితిన్ విజ్ఞప్తి చేసారు.

# వార్త కథనానికి స్పందన

ములుగు జిల్లా క్రైం, ప్రభాతవార్త :

సోమవారం వార్త దినపత్రికలో గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం ఇదేనా...? అని ప్రచురితమైన కథనానికి స్థానిక గ్రామ పంచాయతీ అధికారి తమ పంచాయతీ సిబ్బందితో కలిసి రంగాపూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు మద్యం సేవించి వదిలేసిన సీసాలను ఏరివేసి ఆ



పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఆశ్రమ పాఠశాల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి విచక్షణరహితంగా మద్యం సీసాలను ఆశ్రమ పాఠశాల వద్ద పడేసిపోయిన సంఘటన ఆదివారం జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన సంగతి పాఠకులకు విధితమే... సరస్వతి నిలయంలో మందు బాబులు తాగి చిందులేసి వదిలేసిన సీసాలు ఏరివేస్తే సరిపోదని గ్రామస్తులంటున్నారు. మళ్లీ






ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మామూళ్ల మత్తులో మునిగి బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారుల తీరు మారకపోతే ఇటువంటగి సంఘటనలు ములుగు జిల్లాలో ప్రతిరోజు ఎక్కడో ఒక చోట కనబడుతూనే ఉంటాయని ప్రజలు అంటున్నారు. అనేక రోజులుగా మందు బాబులకి అడ్డాగా మారిన ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆకతాయిలు మద్యం సేవించడానికి ప్రధమ కారణం బెల్టు షాపులు గల్లీ గల్లీకి ఒకటి ఉండటమే కారణమని స్థానిక మహిళలు ఆరోపణలకు ఎక్సైజ్‌శాఖ అధికార యంత్రాంగం సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

